విజయ సిందూరము
రిజిష్టరు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులములు ౪ ౮-౧౫
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు-వలూదు

ఆంధ్రపత్రిక

చెరకు పండు మెషినరి
కొరకు మమ్ము సంప్రదింపుడు.
రాం నారాయణ్ బెనర్జీ అండ్ సన్.
సోల్ ప్రొప్రయిటర్లు:
మదన్ మోహన్ బెనర్జీ పుత్రులు
దేవానంద బెనర్జీ అండ్ బ్రదర్సు,
43, మధుసూదన్ నాథ్ చౌదరీలేన్, హౌరా.
చెరకు గడలు, పిండు మెషినరీ,
వాటి భాగములు తయారుచేయు పేరొందిన ప్రథమ సంస్థ.
ఐయిటి ఆర్డర్లు శీఘ్రముగాను శ్రద్ధగాను గమనింపబడును.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 248 SATURDAY 11th DECEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

అగ్రన్యాయస్థానం ద్వారా ప్రాథమిక హక్కుల సంరక్షణ కవకాశం

చైనాకు అమెరికా సహాయం

మదాంచాంగ్ - ట్రూమన్ చర్చలు

హాంగ్‌కాంగ్ రక్షణకు బ్రిటిష్ సన్నాహాలు

వాషింగ్‌టన్, డిసెంబరు 9: చైనాకు అమెరికా చేయదగు సైనిక ఆర్థికసహాయం గురించి ట్రూమన్ అధ్యక్షుడు రేపు మదాంచాంగ్‌కైషేక్‌తో చర్చింపనున్నాడు. ఈ విషయాన్ని అధ్యక్షుడే నేడు పత్రికావిలేఖరులకు వెల్లడించాడు.

చాంగ్‌కైషేక్ సతికి రేపు ట్రూమన్ తేనీటి విందు నిచ్చుచున్నాడు. అయితే అప్పుడు ట్రూమన్‌సతి, మార్షల్ సతి కూడా విందులో పాల్గొన గలరు. అందువల్ల ఈ విషయం చర్చించరని ఇంతవరకూ తలచినారు. విందుసందర్భంలో చీనాకుసహాయం గురించి చర్చించ గలరా అని ట్రూమన్‌ను ప్రతికా విలేఖరులు ప్రశ్నించగా, "అందుకే చాంగ్ సతి వచ్చుచున్నది" అని సమాధాన మిచ్చినాడు.

ఆసియాకు ఆర్థిక సహాయం

న్యూయార్కు, డిసెంబరు 9: ఆసియా దేశాలకు వెయ్యి మిలియన్లల డాలర్లు సైనిక, ఆర్థిక సహాయం ఇవ్వవలెనని చీనా విదేశ మంత్రి వాంగ్ షిచి అమెరికన్ విదేశాంగమంత్రి మార్షల్‌ను కోరినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక నాంకింగ్ విలేఖరి వ్రాయుచున్నాడు.

చీనా విదేశ మంత్రి ఈ విషయమును మార్షల్‌ను, పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సమావేశ సందర్భంలో నలుబన్నప్పుడు కోరినాడట. సైనిక ఆర్థిక సహాయం విషయంలో యూరప్‌తో సమానంగా ఆసియాను పరిగణించ వలెనని చెప్పినాడట.

హాంకాంగ్‌కు గూర్ఖాలు

కమ్యూనిస్టుల పురోగమనంవల్ల పరిస్థితి నానాటికి విషమించుచున్నదనీ, అందువల్ల హాంకాంగ్ రక్షణకు ఉన్న సైన్యం గూర్ఖ అదనంగా మలయానుంచి గూర్ఖాదళాలను తెచ్చుచున్నారనీ బ్రిటిష్ అధికారులు నేడు సింగపూరులో ప్రకటించినారు. మలయాలో పరిస్థితి కొంత చక్కబడుచున్నందువల్ల గూర్ఖాలను పంపవీలున్నదని చెప్పుచున్నారు.

హాంకాంగ్ గవర్నరు సర్ అలెగ్జాండర్ గ్రాంథామ్ "కమ్యూనిస్టులతో సమాధానం అసంభవం. కీడును ఎవరూ తెచ్చిపెట్టుకొనరు" అని నేడు హాంకాంగ్‌లో చెప్పినాడు.

చైనాకు బ్రిటన్ సహాయపడలేదు

బెవిన్ స్పష్టీకరణ

లండన్, డిసెంబరు 9: తన రిక్త ఆపరిస్థితి క్లిష్టమగా నుండుటచే, చైనా అంతర్యుద్ధములో ప్రభుత్వసేనలకు పెద్ద సహాయమేమీ చేయలేనని, బ్రిటన్, చాంగ్‌కైషేక్ ప్రభుత్వమునకు విశదపరచినట్లు, బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి, నేడు కామన్సుసభలో, బ్రిటిష్ విదేశాంగ రాజనీతిపై చర్చను ప్రారంభించుచూ వెల్లడించెను.

"యుద్ధకాలంలో మిత్రమండలి యుద్ధతంత్రాంగరీత్యా వైతేనేమి, యుద్ధానంతర పరిస్థితుల ఫలితముగా వైతేనేమి, చైనాతో ప్రత్యక్షసంబంధంగల దేశము అమెరికాయే. అందుచేత, బ్రిటనకంటె ఎక్కువగా అమెరికాయే నేటి అంతర్యుద్ధంలో చైనాకు సహాయపడవలసివున్నది."

చైనా ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము కల్పించుకోబోమని, బ్రిటన్, అమెరికా, రష్యాలు 1945 లో మాస్కోలో కుదుర్చుకొన్న ఒడంబడికను, తు, చ తప్పకుండా బ్రిటన్ అనుసరించుచున్నది. అయినప్పటికీ, చైనా అంతర్యుద్ధంలో యిప్పుడీ విషమ పరిణామము సంభవించుటచేత, చైనాలోని మనపౌరుల యోగక్షేమములను గాని, మన వాణిజ్య ప్రయోజనములను, ఉపేక్షించజాలము. ప్రస్తుతపరిస్థితిని ప్రభుత్వము బహు జాగ్రత్తగా కనిపెట్టుచున్నది. అంతర్యుద్ధములో నిమగ్నమైయున్న ఉభయపక్షములు, బ్రిటిష్‌ప్రజల ఆస్తి ప్రాణములను మన్నించి కాపాడునని ఆశించుచుంటిమి. ఈ అంతర్యుద్ధము తుదకేవిధముగా పరిణమించునో ఫలితమెట్లుండునో ఎవరూ జోస్యము చెప్పలేరు. ఏమైనా, సత్వరమే శాంతి పునరుద్ధరింపబడునని ఆశించుట ప్రపంచ ధర్మము. శాంతి పునరుద్ధరింపబడి, పునర్నిర్మాణ కృషి ప్రారంభమైనే వీలైనన్ని విధాలా చైనాకు మనం సహాయపడగలము" అని చైనా వ్యవహారములపట్ల బ్రిటిషుప్రభుత్వ వైఖరిని విశదపరచుచూ, విదేశాంగమంత్రి బెవిన్ ఉద్ఘాటించెను.

కన్సర్వేటివ్ సభ్యుని హెచ్చరిక

ఏకోవిధమైన సహాయము సత్వరమే చేయకపోయినట్లైన కొన్ని నెలలోనే చైనా యావత్తు కమ్యూనిస్టుల కైవసంకాక తప్పదని, లిఖితముగా, యావదాశిఖండముపై ఆధిపత్యము సంపాదించుకొను విషయంలో రష్యాకింకే అడ్డు ఉండదని, కన్సర్వేటివ్ సభ్యుడు బ్రిగేడియర్ మెల్లీ హెచ్చరించెను.

పరస్పరస్పర్ధలతో సతమవుచున్న, ఇండియా పాకిస్థాన్‌లు, సోవియట్ రష్యా ఆర్థిక రాజకీయ శక్తికి ఆటకాలమను తట్టుకోగలవని, ఆశించుటకు వీలులేదు" అని బ్రిగేడియర్ మెల్లీ అనెను.

కొమింటాంగ్ సంస్కరింపబడునెడల, ప్రజాదరణబడయగల ప్రభుత్వము యేర్పాటగునెడల, చైనాకు సర్వవిధముల సహాయపడెదమని బ్రిటన్ స్పష్టము చేయవలెనని లిబ్రల్ కన్సర్వేటివ్ సభ్యుడు వాల్టర్ ఫ్లెచర్ సూచించెను.

కాశ్మీర్ మహారాజా

న్యూఢిల్లీ, డిసెంబరు 9: జమ్ము, కాశ్మీర్ మహారాజా, మహారాణీగారలు భారత ప్రధానామాత్యులు, ఉప ప్రధాని పటేలును దర్శించి నేడు శ్రీనగరుకు ప్రయాణమై వెళ్లిరి.

బొంబాయి రేవు కార్మికుల సమ్మె విరమణం

బొంబాయి, డిశంబర్ 9: బొంబాయి రేవు కార్మికుల యూనియన్ నాయకులు 8 గురు అరెస్టు చేయబడిన కారణముగా కడచిన సోమవారం ఉదయంనుంచీ 15000 కార్మికులు పనిమానివేసి సమ్మె చేయుచున్నారు. ఈ సమ్మెను ఉపసంహరించుటకు, యూనియన్ కార్యవర్గ సమావేశమునందు నిర్ణయింపబడినది. ఈ తీర్మానమును బలపరచుటకు రేపటిఉదయం సర్వసభ్య సమావేశము యేర్పాటు చేయబడినది.

యావత్తు రాజ్యాంగానికి ప్రాణప్రదమైన క్లాజుకు పరిషత్తు ఆమోదం

హక్కుల అమలుజరిపేందుకు పార్లమెంటుకు శాసనాలుచేసే అధికారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: భారతపౌరులకు నూతనరాజ్యాంగంలో ఇవ్వబడిన ప్రాథమిక హక్కులకు భంగంకలుగకుండా కాపాడేనిమిత్తమై, భారత సుప్రీంకోర్టుకు ఆ హక్కులను అమలుపరిచే అధికారాలన్నిటినీ ఇస్తూ రాజ్యాంగపరిషత్తు నేడు నిర్ణయించినది.

రాజ్యాంగ ముసాయిదాలో ఈ ఏర్పాటును ప్రతిపాదించిన 25 వ అంశమును రాజ్యాంగపరిషత్తు స్వల్ప సవరణలతో ఆమోదించినది. ఈ అంశం రాజ్యాంగానికంతటికీ ప్రాణంవంటిదనీ, ఇదే లేకపోతే రాజ్యాంగప్రణాళిక అంతా నిరర్థకం కాగలదనీ, డా॥ అంబేద్కర్ దీని ప్రాధాన్యతను వివరిస్తూ హెచ్చరించెను.

ఈ అంశం ఈవిధంగా నిర్దేశిస్తున్నది: "ఈ రాజ్యాంగంలో చెప్పబడిన ప్రాథమిక హక్కులను అమలుపరచమని భారతీయపౌరులు సుప్రీంకోర్టుకు విజ్ఞాపించుటనే అధికారాన్నికలిగివున్నారు. ఈ హక్కులను అమలుపరచుటకై అవసరమైన ఆజ్ఞలను, హెబియస్ కార్పస్, మాండమస్‌రిట్, ప్రొహిబిషన్ ఆర్డర్, కోవారంట్, సర్టియోరరీ మొదలైన తాఖీదులరూపేణా ఇచ్చు అధికారము భారత సుప్రీంకోర్టుకు ఉన్నది. ఈ అంశములోని రెండవ క్లాజు ప్రకారం సుప్రీంకోర్టుకు ఇవ్వబడే అధికారాలకు బాధకంగా ఉండని పద్ధతిమీద. ప్రాథమిక హక్కులు అమలుపరచుటకు సుప్రీంకోర్టుకు ఉండే అధికారాలను, భారత పార్లమెంటు శాసనం చేయటంద్వారా ఇతర న్యాయస్థానాలకుకూడా సంక్రమింపజేయవచ్చును. అయితే ఆ న్యాయస్థానాల అధికారాలు వాటి జూరిస్ డిక్షన్ ప్రాంతపుమేరవరకే ఉండగలవు. ఈ అంశంపలన హామీ యివ్వబడుతున్న హక్కులు, ఈ రాజ్యాంగంలోనే ఇతరత్రా చేయబడిన ఏర్పాట్లకు మినహా, వేరే ఏ ఇతర విధంగా భంగపాటు చెందకూడదు.

సైన్యమునకు సంబంధించిన విషయాలలో ఈ ప్రాథమిక హక్కులను సవరించుటకూ, ఈ హక్కులను అమలు పరచుటకు కావలసిన శాసనములను చేయుటకూ భారత శాసనసభకు అధికారమిస్తూ పరిషత్తు ముసాయిదాలోని మరి రెండు క్లాజులను కూడా ఆమోదించినది.

సవరణలు

చర్చలో ఈ అంశముపై 5 ప్రధాన సవరణలు ప్రతిపాదించ బడినవి. నజీరుద్దీన్ అహ్మద్‌గారు తమ సవరణలో అందరు ప్రజలకూ సుప్రీంకోర్టుకు పోయే తాహతు ఉండదు కనుక అన్ని న్యాయస్థానాలకూ ఈ హక్కులను అమలు పరచే అధికారం ఉండవలెను" అని సూచించిరి. అత్యవసర పరిస్థితులలో ప్రాథక హక్కులను సంకుచితపరుస్తూ శాసన సభ శాసనాలు చేయవచ్చును కనుక ఆశాసనాలు సవ్యమైనదీ కానిదీ పరిశీలించి నిర్ణయించే అధికారం సుప్రీంకోర్టుకు ఇవ్వవలెనని వి. ఎస్. సర్వతే గారు ప్రతిపాదించిరి. ముసాయిదా ప్రతిపాదనలో సుప్రీంకోర్టు ఇవ్వగల ఆజ్ఞల (హెబియస్ కార్పస్ మొ.)ను వర్ణిస్తు

(5-వ పేజీ చూడుడు)



రాజ్యాంగరచనా సంఘం అధ్యక్షుడు డా॥ అంబేద్కర్

రామపాద సాగరం

మార్చిలో నిపుణులవిచారణ

గాడ్గిల్ మత్తయాగార్లతో రంగాగారి చర్చలు

ఢిల్లీ, డిసెంబరు 9: ఆచార్య రంగాగారు, ఆం. రా. కాం. సంఘాధ్యక్షులు నేడు మంత్రి గాడ్గిలు, డా॥ ముత్తయ్యగార్లను దర్శించి, రామపాదసాగరం, కృష్ణ పెన్నారు ప్రాజక్టుల సమస్యలను చర్చించి, ఈ రెండు ఒకేసారి వీలయినంత త్వరగ ప్రారంభించుట మంచిదని, సూచించిరి. మంత్రులు ఆ ప్రాజక్టులపని ఎంతవరకు కొనసాగినదో వివరంగా రంగాగార్కి తెలిపి, వీలయినంతత్వరగ ప్రారంభించెదమని చెప్పిరి.

అంతర్జాతీయ ఇంజనీరు నిపుణుల సంఘంవారు మార్చిలో ఇండియూపచ్చి యీ ప్రాజక్టులగూర్చి సలహా చేయుదురని తెలియుచున్నది.

ఆసియా పారిశ్రామికాభివృద్ధికి పశ్చిమరాజ్యాలఆటంకం

దూరప్రాచ్య ఆర్థికసంఘంలో రష్యాప్రతినిధి ఆరోపణ

లాడ్‌స్టన్ (ఆస్ట్రేలియా), డిసెంబర్ 9: "అనేక సం॥ల నుండీ తాము దోచుకుంటున్న ఆగ్నేయాసియా సంపదలు చేయి జారిపోకుండా చూడుటకై పశ్చిమరాజ్యాలు ఈ ప్రాంతదేశాలు పారిశ్రామికంగా అభివృద్ధిచెందకుండా అనేక ఆటంకాలు కలిగిస్తున్నవి. ఈ ప్రాంతాల ఆర్థిక పునర్నిర్మాణమన్న పేరుతో ఈ సమావేశం ఎదుటఉంచబడిన వివరములు కేవలం 'అభివృద్ధినిరోధకుల కల్ల బొల్లికబుర్లు' మాత్రమే. ఈ ప్రాంతాలు ఆర్థికంగా ఎందుకు వెనుకబడినదో కారణాలను వివరించినట్లు ఆ నివేదికలో చెప్పుకున్నప్పటికీ, పాలకరాజ్యాల పెత్తనంనుండి తప్పించుకొన ప్రయత్నిస్తున్న ఆదేశాల ప్రయత్నాలకు విఘాతం కలిపించటానికే ఆ నివేదిక ఉద్దేశింపబడినది," అని నేడు సమితి దూరప్రాచ్య ఆర్థికసంఘంలో సోవియట్ ప్రతినిధి సోవికాన్ (ఇండియాలో సోవియట్ రాయబారి) ఆరోపించెను.

అమెరికా తాను చేస్తున్న సహాయాలన్నిటికీ కొన్ని షరతులను పెట్టి ఇస్తున్నదని సోవికాన్ చేసిన ఆరోపణను అమెరికన్ ప్రతినిధి బోవెన్ ఖండించెను. ఈ ప్రాంత దేశాలకు, యుద్ధం అయినప్పటి నుంచీ, అమెరికా 20 లక్షల డాలర్లను కేరళం గ్రాంట్లుమాదంగా సహాయంచేసినదనీ, మార్షల్‌ప్రాచ్యం సంపదలతో, శాంతితో అభివృద్ధి చెందటమే అమెరికా కోరుకున్నదనీ బోవెన్ అన్నాడు.

ఫిలిప్పీన్స్ ప్రతినిధి గల్లెగో మాట్లాడుతూ యంత్రాలతో వ్యవసాయం చేయుటకు తమదేశానికిగల విముఖతను వివరించెను.

మేము అమెరికా తాబేదార్లం కాదు

ఆస్ట్రేలియా ప్రధాని వివరణ

కాన్‌బెర్రా, డిసెంబర్ 9: "ఆస్ట్రేలియన్‌లు ఒకరికి బంతపూజేవారుకాదు. సమితిమార ప్రాచ్య ఆర్థికసంఘంలో ఎసోసియేట్ సభ్యత్వంకొరకు ఇండోనీసియా రిపబ్లిక్ పెట్టుకున్న దరఖాస్తును ఆస్ట్రేలియా ఆమోదించుటకు గల పూర్తి బాధ్యత నాదే. ఆస్ట్రేలియా ఎవ్వరికీ తాబేదారీ చేస్తూ ఆ విధంగా ఆమోదించలేదు." అని ఆస్ట్రేలియా ప్రధాని జె. బి. చిఫ్లే నేడు ఆస్ట్రేలియన్ పార్లమెంటులో ప్రతిపక్ష ప్రతినిధి చేసిన ఆరోపణలకు సమాధాన మిస్తూ స్పష్టపరచెను.

"రష్యాతప్ప మరే ఇతర యూరాపియన్ దేశమూ ఇండోనీసియా దరఖాస్తును ఆమోదించలేదే!" అని మరొక లిబరల్ సభ్యుడు వ్యాఖ్యానించెను. దానికి చిఫ్లే ఈ కింది విధంగా సమాధానమిచ్చెను:

"పాకిస్థాన్‌ప్రజలు తెల్లజాతివారుకాకపోయినప్పటికీ ఆ దేశం బ్రిటిష్ కామన్వెల్త్‌లో ఒకటిగానే పరిగణింపబడుతున్నది. న్యూజీలాండ్ కామన్వెల్త్‌లోకల్లా బ్రిటనుకు అత్యంతసుముఖమైనవని చెప్పవలెను. ఇవి రెండూకూడా ఇండోనీసియాను బలపరచినవి. అదేకాక బ్రిటన్ తటస్థంగా ఊరుకున్న దేశాని దరఖాస్తును ప్రతిఘటించలేదు. ప్రపంచశాంతికి సంబంధించిన విషయాలలో మనం అమెరికా బ్రిటన్లతోనూ, ఆర్థికాభివృద్ధి విషయమై బ్రిటనుతోనూ సహకరించుటానికి మనం సిద్ధంగా ఉన్నాము. కాని మనం ఎవరికీ ఏది ఇష్టమో విచారించి దానికల్లా 'తందాన' పాడే తాబేదార్లము కాము."

భారతదేశ స్వాతంత్ర్య రక్షణే సైనికుల బాధ్యత

ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

డెహ్రాడూన్, డిసెంబరు 9: "మీరంతా మీ శిక్షణను పూర్తి చేసుకుని భారత సైన్యంలో నూతన జీవితాన్ని ప్రారంభించనున్నారు. అనేక గొప్పబాధ్యతలు మీపై పడునున్నవి. వాటన్నిటినీ మీరు సక్రమంగా నిర్వహించి మీదేశానికి సేవచేయవలెను. ఎంతో కష్టపడి సాధించిన మన స్వాతంత్ర్యాన్ని రక్షించటమే భారతసైన్యముయొక్క ఏకైక ప్రయోజనము. స్వాతంత్ర్యరక్షణకు ఎంతో జాగరూకులై ఉండటం అవసరం. మహనీయతకు చిహ్నమైన హిమాలయపర్వత పాదములదగ్గర మీరు శిక్షణను పొందిరి. ఆ పర్వతము వలెనే మీరుకూడా, తలను ముంచివేసే ప్రమాదాలు చుట్టుపెట్టినప్పుడుకూడా చలించకుండా స్థిరంగా నిలబడవలెను." అని భారత ప్రధాని పండితనెహ్రూ నేడు డెహ్రాడూన్ సైనిక కళాశాలలో ప్రత్యేకశిక్షణను ముగించి వివిధశాఖలలో ప్రవేశించనున్న సైనికోద్యోగుల కళాశాలనిర్గమన విన్యాసములో ఉద్బోధించెను.

భారతసైన్యంలోని వివిధ శాఖలలోనూ ముఖ్యంగా టెక్నికల్ శాఖలలో ఆఫీసరులకు కొరతలు ఏర్పడటంవల్ల డెహ్రాడూన్ సైనిక కళాశాలలో విశ్వవిద్యాలయ పట్టభద్రులకు 10½ నెలలపాటు ప్రత్యేక సైనికోద్యోగ శిక్షణ ఇవ్వబడినది. ఈ మొదటి జట్టులో 82 మంది ఉన్నారు. వీరిలో 7 గురు భూతలపోరాట దళాలలోనికీ, మిగిలినవారు వివిధ టెక్నికల్ శాఖలలోనికీ ప్రవేశం చెందరు.

"భారత సైన్యానికీ ప్రపంచంలో గొప్ప ప్రతిష్ఠ ఉన్నది. మీ యొక్క సత్ప్రవర్తనమీద దాని భవిష్యత్ గౌరవము ఆధారపడిఉన్నది. భారత సైన్యము ఇతరులపై దాడిచేయుటకై ఉద్దేశించబడలేదు. భారతదేశానికి ఇతరదేశాలపై దురాక్రమణ వాంఛలు లేవు. సామ్రాజ్యవాదపు రోజులు గతించిపోయినవి. ఎంతో కష్టపడి మనం సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుటమే ప్రస్తుతం భారత సైన్యంయొక్క ప్రధాన ప్రయోజనం. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలెనంటే మనం అప్రమత్తులై ఉండవలెను. మనం ఊరికనే కూర్చుని ఉంటే ప్రయోజనం లేదు. మన దేశాన్ని అనేక గొప్ప సమస్యలు పీడిస్తున్నవి. ప్రభుత్వం కేవలం ఉత్తరువులు జారీ చేయటంవల్లనే అవి పరిష్కారం కావు.

మన సమస్యలు పరిష్కారం కావలెనంటే, మనం ఒక గొప్పజాతిగా తయారు కావలెనంటే విజ్ఞానము, శౌర్యము, హృదయ వైశాల్యత,— వీటన్నిటికన్నా ముఖ్యంగా ఐక్యత అవసరం. మనదేశాన్ని అభివృద్ధి చేయటంలో సైనికులకు కూడా ప్రధానపాత్ర ఉన్నది. మనదేశం ఏ అశయాలు కొరకయితే పాటుపడుతున్నదో

(5-వ పేజీ చూడుడు)

చైనా రాజధానికి 30 మైళ్లలో రైలు వంతెనవిధ్వంసం

పీపింగ్ పరిసరాలలో కమ్యూనిస్టు బలాల కేంద్రీకరణ

నాంకింగ్, డిసెంబరు 10: చైనారాజధాని నాంకింగ్ నగరంపైకి నెట్టుకొని వచ్చుచున్న కమ్యూనిస్టుసేనలు మధ్య చైనాలోని ప్రభుత్వసేనలకు సరఫరాలు అందజేసే ప్రధాన రైలుమార్గమును రాజధానికి 30 మైళ్ల దూరమున సరికివేసి, ఇటీ రైలుమార్గముపై వున్న ఒక వంతెనను పడగొట్టివేసిరి. ఈ రైలుమార్గము నాంకింగ్‌కు ఎదురుగా యాంగ్‌ట్సే నదిఒడ్డునవున్న పుక్యోకో పట్టణము వరకు దక్షిణదిశగ వెళ్లునది.

రైలుమార్గమును మరమ్మతు చేయుటకు కార్మిక బలగమును ప్రభుత్వము పంపినది. మరమ్మతు పని అంతా నేనే పూర్తి కావచ్చును.

భూగుసీన్ రైలుస్టేషనుకు సమీపమున వున్న వంతెనను స్థానిక కమ్యూనిస్టు గెరిల్లాలే కూలద్రోయుటకు ఆలోచనచేసిరి.

మధ్యచైనా యుద్ధరంగములో ప్రభుత్వసేనలకు నిన్న నేడూ ఘోరమైన పరాజయములు సంప్రాప్తించినట్లు విశ్వసనీయమైన వర్గములద్వార తెలియుచున్నది. కాని, ప్రభుత్వవర్గములు మాత్రమే ఈ విషయమై తమకేమీ తెలియదని చెప్పుచున్నవి.

గతరాత్రి వెలువడిన అధికార ప్రకటన మధ్యచైనా యుద్ధరంగ ప్రస్తక్తినే తీసుకొని రాలేదు. విపరీతమైన వర్షముల ఫలితముగ భూతల దళములు, వైమానిక బలములు కదలుటకు వీలులేక చిక్కుబడిపోవు తెలియుచున్నది.

నైరృతిదిశగా విజృంభించుచున్న కమ్యూనిస్టుదళము పీపింగ్-హాంకో రైలు మార్గముపైగా పీపింగ్ నగరమునకు మరీ సమీపములోనికి రాగలిగినదని రాయిటర్ వార్తలు తెలుపుచున్నవి. వాయవ్య దిశనుండి పీపింగ్‌పైకి శీఘ్రగతిని పురోగమించుచున్న కమ్యూనిస్టులు కొంత విరామ

[5 పేజీ చూడుడు]

దేశమంతటా రాష్ట్రీయస్వయంసేవక సంఘసభ్యుల అరెస్టులు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: రాష్ట్రీయ స్వయంసేవక సంఘముపై నిషేధమును తొలగించవలెనని, సంఘనాయకుని విడుదలచేయవలెనని కోరుచూ, తమ సంస్థపై ఆరోపింపబడిన నిందలను నిరూపించనిదే నిషేధమునుంచుట అక్రమమని నినాదములు చేయుచూ, సంఘసేవకులు నేడు భారతదేశములోని ముఖ్యనగరాలన్నిటిలోనూ సత్యాగ్రహము ప్రారంభించిరి. అనేకచోట్ల పోలీసులు వందలాది సభ్యులను అరెస్టుచేసిరి. ఢిల్లీలో సంస్థ సానుభూతిపరుల సమూహముపై పోలీసులు లాఠీఛార్జీచేసి చెదరగొట్టిరి. చాందినీచౌకులో పోలీసులు బాష్పవాయు ప్రయోగము (టియర్‌గాస్) చేసినారు.

రాష్ట్రీయ స్వయం సేవకసంఘనాయకులు గోల్వల్కర్, పి. బి. ధనీ, యం. యస్. ఘటాటేగార్ల ప్రకటనలను వేనినీ పత్రికలుగాని వార్తాప్రచారసంస్థలుగాని ప్రచురించరాదని మధ్యరాష్ట్రీయుల ప్రభుత్వం నేడు దేశశాంతిరక్షణ శాసనము ననుసరించి ఉత్తరువు చేసినది. సంఘ చాలకులు శ్రీ గోల్వల్కర్ నాగపూర్‌లోనూ, సంఘ ప్రధాన నిర్వాహకులు ధనీ ఢిల్లీలోనూ నిర్బంధములో నున్నారు.

ఢిల్లీలో నిన్ననూ ఈ రోజు ననూ దాదాపు 200 మంది సత్యాగ్రహులు అరెస్టుచేయబడినారు. నేడు అరెస్టయినవారు దాదాపు 150 మంది. వీరిని ఢిల్లీ మేజస్ట్రేటు నేడు విచారించిరి. 85 మందికి ఊరేగింపులపై నిషేధాజ్ఞ నుల్లంఘించినందుకు మూడుమాసాలమొదలు సంవత్సరం వరకూ కఠిన పరకం, జరిమానాలు విధించబడినవి. నిన్న అరెస్టుచేసిన 50 మందినీ శాంతిరక్షణ శాసనము ననుసరించి నిర్బంధములోనుంచినారు.

చాందినీచౌకులో సంస్థ సానుభూతిపరుల సమావేశాన్ని చెదరగొట్టుటకు పోలీసులు బాష్పవాయుప్రయోగము చేసినారు. నగరంలో మరొకప్రాంతంలో పోలీసులు లాఠీఛార్జి చేసినారు.

ఉదయంనుంచి సంఘసేవకులు వివిధ దళాలుగా నగరవీధులలో ఊరేగుచూ, సంఘ చాలకులు గోల్వల్కర్‌గారిని విడుదలచేయవలెనని, సంస్థపై నిషేధం తొలగించవలెనని నినాదములు చేయుచూ, సత్యాగ్రహము చేయుచున్నారు.

(5-వ పేజీ చూడుడు)

కడుపు నొప్పి

భోజనానంతరం మీకు కడుపునొప్పిలో నిలవిం లాడిపోవారంటే మీ ఉదరంలో ప్రమాదకరమైన ఆమ్లాధిక్యత జనిస్తున్నదనీ, జీర్ణంకాని ఆహారాన్ని పులియబెట్టి, వాయువు సృష్టించి సున్నితమైన ఉదరకోశపు పొరలనే చెరుపుచేస్తున్నదనీ అర్థం. ఈ హంగామా ఆంతరా కారణమైన ఆమ్లాధిక్యతను విడుగుదుపెట్టి మీబాధను నమూలగా అరికట్టండి. మీకు కావలసినది బిస్మాగ్ (బైస్యురేటెడ్ మెగ్నీషియా) ఉదరకోశంలోని ఆమ్లాధిక్యతను తటస్థమే అరికట్టగలిగిన జగత్ప్రసిద్ధమైన కొవిదం ఇది. ఇంకొక మాట మీకు అజీర్ణం చేసినప్పుడు కొంచం 'బిస్మాగ్'ను నీళ్లలో వేసుకోండి. మూడు నిముసాలలో బాధ అస్వస్థత యావత్తూ అదృశ్యమౌతుంది. నేటి నుంచి మీరు ఏమనుకుంటే అది. ఎప్పుడను కుంటే అప్పుడు ఆ పైన బాధగాని అస్వస్థతగాని కలుగుతుందనే భయములేకుండా తినగలరు.

మీకు కావలసినది బిస్మాగ్

పొడరుగాను, బిళ్లలుగాను, అందరు కెమిస్టులవద్దను స్టోరులలోను దొరకును.

BISMAG

సోల్ ఏజంట్లు:
జార్జ్ మోనార్సు & కో లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనండి

రంగులో కాదు, మా ఆయుర్వేదీయ వరిమళైలము మీ తెల్లజుట్టును, స్వాభావికమైన నల్లదనములోనికి జేసి, మరల ఎన్నటికి తెల్లపడకుండచేయును, మెదడు దౌర్బల్యము, చికాకు, తలనొప్పి-మున్నగు వానిని కుదుర్చును, దృష్టి పాటవమును పెంపొందించును. నమ్మకములేనిచో, మీ సొమ్ము వాపసు చేయుటకు పూచీ కొట్టిగా నెరసినచో వెల రు 2.8-0. ఇంతకు యెక్కువగా నెరిస్తే 3-8-0. అంత నెరిస్తే 5-0-0

L. N. GUPTA PHARMACY
No. 52 P. O. Nawadah (Gaya)

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కందిపప్పు, మినపపప్పు, శనగపప్పు, నువ్వులనూనె సప్లయిచేయుటకు టెండర్లు

ఎం. & ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు కందిపప్పు, మినపపప్పు, శనగపప్పు, నువ్వులనూనె సప్లయిచేయుటకు దిగువ తెలిపిన మాదిరి సూపర్ స్క్రైబ్ చేసిన విడివిడి టెండర్లు సీలుచేసిన కవర్లలో 20-12-1948 తేది మధ్యాహ్నము 3 గంటల వరకు డిప్యూటి జనరల్ మేనేజరు (గ్రెయిన్ షాపులు) గారికే కోరబడుచున్నవి.

సరుకు — టెండరుమీద వ్రాయవలసిన సూపర్ స్క్రిప్షన్.

కందిపప్పు — "GS/OR/TD/MAS/VIII Tender for Toor Dhall"

మినపపప్పు — "GS 101/OR/VIII Tender for Blackgram Dhall"

శనగపప్పు — GS/248/OR/VI Tender for Bengalgram Dhall"

నువ్వుల నూనె — "GS/OR/86/XXIII Tender for Gingelly Oil"

ప్రతిసరుకుకు విడివిడిగా నిర్ణీతఫారములో టెండర్లు పంపవలెను. టెండరు ఫారము ఖరీదు రు 1/- మద్రాసు, హార్బర్ టవున్‌లోని యీ రైల్వే ఫే-మాస్టరు అండు క్యాషియరుగారికి మణియార్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరుద్వారా గాని చెల్లించవలెను. (ఈ సొమ్ము వాపసు చేయబడదు)

సదరు సొమ్ము ఫే-మాస్టరు అండ్ కాషియర్ గారికి చేరిన వెంటనే సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలతో సహా టెండరు ఫారము పంపబడును.

Dy. General Manager, (G. S.)
Madras.
7-12-48.

"ప్రాసిక్యూషన్ కథనం ఋజువైంది గనుక ఇంకా సాక్షుల విచారణ అవసరం లేదు"

గాంధిజీ హత్యకేసులో దఫ్తరీవాదం ముగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: గాంధీజీ హత్యకేసులో దఫ్తరీగారు నేడు ప్రాసిక్యూషన్ వాదమును ముగించిరి. రేపు ఆప్టేతరపు న్యాయవాది మంగల్‌గారు తమ వాదమును వినిపించెదరు.

దఫ్తరీగారు ప్రాసిక్యూషన్ వాదమును కొనసాగించుచూ డా॥ పర్చూరే తండ్రి సదాశివ గోపాల పర్చూరే పూనాలో జన్మించి అక్కడే విద్యాభ్యాసము చేసినాడని చెప్పిరి. సదాశివ గోపాల పర్చూరే గ్వాలియర్ సంస్థాన ప్రభువుపట్ల భక్తిగల వాడైనప్పటికీ, ఆ సంస్థానములో ఉద్యోగము చేసినప్పటికీ, భారతదేశపు పౌరస్వత్వము అతనికి పోదని దఫ్తరీగారు చెప్పిరి. అందువల్ల వారి కుమారుడైన డా॥ పర్చూరేగారు బ్రిటిష్ ఇండియా పౌరసత్వానికి బద్ధుడు. అట్లు కొనప్పటికీ, స్వాతంత్ర్య ప్రదానశాసనము ననుసరించి, భారత అధినివేశంలో చేరిన సంస్థానములలోని ప్రజలకు ఈ ప్రత్యేక న్యాయస్థానం నిర్ణయించిన ఉత్తరువు వర్తించగలదు. అందువల్ల డా॥ పర్చూరేను ఈ న్యాయస్థానములో విచారించుటకు ఆక్షేపణ ఉండజాలదు.

డా॥ పర్చూరే తన నేరమును అంగీకరించుచూ గ్వాలియర్ మేజస్ట్రేటు సమక్షంలో ఇచ్చిన స్టేట్‌మెంటు మనస్ఫూర్తిగా ఇవ్వలేదని నిరాకరించినాడు. అయితే ఇట్లు ఇప్పుడు నిరాకరించుటకు గాని అప్పుడు ఆ స్టేట్‌మెంటు ఇచ్చుటకు గాని గల హేతువులను నిరూపించుటకు ఆధారమేమి డా॥ పర్చూరే చూపుటలేదు. సక్రమముగా ఇవ్వబడిన స్టేట్‌మెంట్‌లోని నేరాంగీకారం స్థిరపడినట్లే భావించవలెను.

నిందితులపై హత్యానేరముతోపాటు కుట్రనేరము లేక పత్యేక సహాయ మొనర్చిన నేరము సక్రమంగా నిరూపించబడిందని ప్రాసిక్యూటర్ దఫ్తరీగారు చెప్పిరి.

నాథూరాంగాడ్సే గ్వాలియర్ నుంచి పిస్తోలు తీసుకువెళ్లి ఢిల్లీలో గాంధీజీని హత్యచేసినాడనుటలో సందేహము లేదు. మదన్‌లాల్ కర్కారేలు ప్రేలుడు పదార్థులుగల సంచిని ఢిల్లీ తీసుకువెళ్ళినట్లు సాక్ష్యములో ఋజువైనది. గాడ్సే ఆప్టేలు జనవరి 17 వ తేదీని ఢిల్లీ వెళ్ళినారు. గోపాల్‌గాడ్సే ఒక పిస్తోలును ఢిల్లీ తీసుకువెళ్లి యుండుట సంభవమేనని నమ్మవలసియున్నది. ఎందుకనగా దీనిని ఢిల్లీ హిందూమహాసభ భవనం వెనుక అరణ్యంలో ప్రయోగించి చూచినట్లు సాక్ష్యమున్నది. నాథూరాంగాడ్సే, ఆప్టే, కర్కారే, మదన్‌లాల్, గోపాల్‌గాడ్సే, బాడ్గే, శంకర్ కిష్టయ్యలు ప్రేలుడు పదార్థాలను చేర్చిన విషయం సాక్ష్యంలో నిరూపించబడింది. నేరకార్యము నిర్వహించుటలో పరస్పరం సహాయపడినారు.

మదన్‌లాల్ గన్‌కాటన్ అద్దును చేర్చి ప్రేలుడుపదార్థాల వినియోగంపై గల నిషేధ ఉత్తరువును అతిక్రమించినాడు. ఇతరులు మదన్‌లాల్‌కు సహాయ మొనర్చినారు. గాంధీమహాత్ముని హత్యాకార్యములో సావర్కార్‌తో సహా నిందితులందరూ సహాయపడినారు.

న్యాయస్థానములో వాఙ్మూలము మిచ్చుటకు రాని ఇతర సాక్షులలో భోపాల్, మనోరమసాల్వీగార్లున్నారు. భోపాల్‌కు సం ఎంత వెదికినా దొరకలేదు. మిగతా వారి సాక్ష్యం అనవసరమని తోచినందువల్ల ప్రాసిక్యూషన్‌వారు తీసుకురాలేదు. సోదాచేసినచో తెల్ల పంచాయతీదార్లను ఏర్పాటు చేసినారు. తేబడిన సాక్ష్యం నేర నిరూపణకు చాలునని ప్రాసిక్యూషన్ అభిప్రాయమనీ దఫ్తరీ చెప్పి తనువాదమును ముగించిరి.

అంతరదినివేశ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: భారతి పాకిస్తాన్ అధినివేశ ప్రతినిధుల సమావేశం గురించి భారతప్రభుత్వ కామన్వెల్త్ శాఖ ఇట్లు ప్రకటించుచున్నది:

రాజకీయ సంఘం నేడుకూడా సమావేశమైనది. కేవలం సమావేశంలో కర్తవ్యం సమాప్తికాగలదని ఆశించుచున్నారు. ఇతర సంఘాలుకూడా నేడు సమావేశమైనవి. కార్యక్రమం తృప్తిగా నడుచుచున్నది.

ఉభయ అధినివేశాలలోనూ కొందరు శరణార్థులవద్ద ప్రభుత్వం స్వాధీనపరుచుకొన్న ఆయుధ, పరికరాలను, లైసెన్సులు గల వారికి తిరిగి ఇచ్చుటకు ఉభయ అధినివేశ ప్రభుత్వాలూ అంగీకరించినవని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు ప్రకటించుచున్నది. ఈ కార్యము నిర్వహించుటకు ఒక పద్ధతి నిర్ణయించబడినది. పశ్చిమ బెంగాల్‌లోని కొందరు శరణులు తమ తమ ఆయుధ పరికరాలను తిరిగి తెచ్చుకొను నిమిత్తం పూర్తి సమాచారమును రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపవలెనని ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది.

ఇస్లాందేశాల శత్రుత్వం, భారతప్రభుత్వ వైఖరి

విశ్వనాథదాసుగారి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: రాజ్యాంగ పరిషత్సభ్యులు, ఒరిస్సా మాజీ ప్రధాని అయిన శ్రీ విశ్వనాథదాసుగారు భారత ప్రభుత్వ విదేశవ్యవహారవిధానాన్ని తీవ్రముగా విమర్శించిరి. ముఖ్యముగా ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాసమస్యనురించి భారతప్రతినిధి అరబ్ రాజ్యాలకు సహాయపడుచున్నందుకు నిరసించిరి. ఇట్టి విభానం వలన భారతదేశం ఇతరదేశాలన్నిటినుంచీ వేరైనది. అరబ్ దేశాలలో మహమ్మదీయులకు అన్యమతస్థులపై శత్రుత్వం లేదని పండిట్ నెహ్రూ ప్రకటించిరి. కాని వెస్వెంటనే మక్కాలోని ముస్లిం ఉలేమాలు కాశ్మీరు సమస్య సందర్భంలో భారతదేశంపై కత్తిగట్టుటకు జిహాద్ (ఇస్లాంమతరక్షణకై అల్లా పేరుతో చేయు దండయాత్ర జరుపవలెనని ఇస్లాం మతస్థుల నాదేశించినారు. భద్రతామండలిలో హైద్రాబాదుసమస్యను విరియా దెచ్చి నొట్టినది. ఇస్లాం రక్షణపేరుతో మనదేశంపై కత్తిగట్టిన అరబ్బుపక్షమును భారత ప్రతినిధి బలపర్చుటలో అర్థంలేదనీ, మన శత్రుత్వ అపకారంచేసియెరుగని యూరుల శత్రుత్వం ఆర్జించి అగ్రరాజ్యాల నిరాకరణకు పాలగుట అనవసరమనీ దాసుగారు చెప్పిరి.

ఢిల్లీ కళాప్రదర్శనమునకు పండిట్ నెహ్రూ బహూకరణం

న్యూఢిల్లీ, డిసెంబరు 8: ఢిల్లీ ప్రభుత్వ భవనములో జరుగుచున్న భారత కళాప్రదర్శనమునకు పండిట్ నెహ్రూ కృష్ణుడు, పాండవులు చిత్రింపబడిన నీడ బొమ్మల సెట్టును పంపించెను. ఇవి డా॥ సోకర్నో చే నెహ్రూకు బహూకరింపబడి జావానుండి కొడిరాబడినవి. పండిట్ నెహ్రూ ఇటీవల 2 సార్లు ప్రదర్శనమునకు వచ్చెను.

పోలీసు ఇన్‌స్పెక్టరు కేసులో ముద్దాయిల విడుదల; తిరిగి ఎరెస్టు

కలకత్తా, డిశంబరు 8: సెప్టెంబరు 9 న కలకత్తా మైదానములో జరిగిన కార్మిక సభలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరును హత్యచేసినందుకు ఎరెస్టుచేయబడిన ఆజాద్ హిందుసైనికుడు దేవనాథ్‌దాసును మరి ఎనిమిది మందిని కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు విడుదల చేసెను. విడుదలకాగానే వీరిలో అయిదుగురు శత్రుమ బెంగాలు రక్షణచట్టరుకింద తిరిగి ఎరెస్టు చేయబడిరి.

బర్మాలో కమ్యూనిస్టు శిక్షణ పాఠశాలలు

రంగూన్, డిశంబరు 8. శిక్షణమొసంగి డిమాక్రటిక్ సేనలో చేర్చుటకుగానుబర్మీస్ కమ్యూనిస్టులు యువకులను బలవంతముగా చేర్చుచున్నారని అధికారరీత్యా నేడు ప్రకటన వెలువడినది. రంగూనకు 40 మైళ్ల దూరమునున్న పెగూలో కమ్యూనిస్టులు రెండు మిలిటరీ శిక్షణ పాఠశాలలను నెలకొల్పిరి

ఎలిజబెత్ యువరాణి పుత్రుని నామకరణము

లండన్, డిసెంబరు 9: ఎలిజబెత్ యువరాణి పుత్రునికి రేపు బుధవారము నాడు బకింగ్‌హాం రాజభవనములో నామకరణ మహోత్సవము జరుపవని అధికార ప్రకటన తెలుపుచున్నది. జార్జిరాజు అస్వస్థుడై వుండకపోయిన, ఈ వేడుక కాంథ్రడింగ్‌హాంలోని సెయింట్ మేరీ మాగెలీన్ చర్చిలో జరుగవలసినది. జార్జిరాజు నామకరణోత్సవము జరిగినది ఈ చర్చిలోనే. రాజమాత మేరీ ఈ ఉత్సవమునకు హాజరగును. కాంటర్బరీ ఆర్చిబిషప్ పౌరోహిత్యము వహించును.

శ్రీమతి విజయలక్ష్మి స్వదేశ ప్రయాణము

లండన్, డిసెంబరు 9: శ్రీమతి విజయలక్ష్మి ఈ రాత్రి లండను నుండి కైరో మీదుగా స్వదేశమునకు విమానములో ప్రయాణమై వెళ్లినది.

రేడియో ప్రోగ్రాములు

విజయవాడ

డిశంబరు 12 ఆదివారం

విజయవాడ (857.1) మీటర్లు

ఉ. 7-0 సుప్రభాతం. 7-10 తెలుగు వార్తలు. 7-20 గీతావళి, నాలం పనజగుప్త, పాటలు. 7-30 వినుపిధి—సురిచిర తారక, పాట. నురపు (నాటకం) ఉరుములు మెరుపులు (శబ్దచిత్రం) అంతరస్థంభం స్వాగతం. 8-0 ఇ. వార్తలు 8-15 వాద్యద్వయి. 5-30 జి. వెంకటరాము కుమారి పాట. 6-0 ఇ. వార్తలు. 6-10 స్థానికవార్తలు. 6-20 గీతావళి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం, మదరాసునుండి 7-15 తెలుగు వార్తలు. 7-30 గీతాలహరి (రికార్డులు) 7-45 జి. వెంకటరాము కుమారి, పాట. 8-0 జి. పైడిపాము, నాగస్వరం. 9-0 ఇ. వార్తలు. 9-15 నాలం పనజగుప్త 9-30 చిత్రవాణి.

మదరాసు

డిశంబరు 12 ఆదివారం

మదరాసు (2)

ఉ. 7-20 అరియకుడి రామానుజయ్యంగారు. 7-30 తారాపథం. 8-15 తెరగానం 9-0 వాయిద్యం-ముఖాను బీంకర్ బీనుగారు 9-10 మశయాశనాటకం. 1-0 డి. వసంత, డి. విముల పాట. 1.30 ఇ. వార్తలు. 1-40 శ్రోతలు కోరినవి. 2-5 తెలుగు వార్తలు. 2-15 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము. 3-0 నాగరబోయిల హరిహరను 4-0 టాకీ రికార్డులు. 4-30 ఇ. వాయిద్యం 5-30 కె. గోపాలస్వామి బెట్టి, పాట. 6-30 గ్రామస్తుల కార్యక్రమం. "అనుపోలగడి" రికార్డుల నాటకం. 7-30 శ్రోతల పరిచయం. 7-45 సి. ఎస్. రాజం 8-30 వి. సేతురామయ్య, ఫిడలు. 9-15 ఇ. వాయిద్యం. 9-30 హిరాబాయి బరోడ్కరు 9-40 టి.ఎస్. గోపాలకృష్ణయ్యరు పాట. 10-10 తెరగానం.

HERE COMES
A definitely Superior
WASHING SOAP

రెండువిధాల లాభకరమైన ఈ క్రొత్త సబ్బును వాడుడు. అది మీ బట్టలను శుభ్రపరచును, వాటిని కాపాడును. ప్రాతకాలపు అవారమైన దాడుడు, దడ్డుడు అవసరం లేకుండా కల్పక వాషింగ్ సబ్బు, మీ బట్టలను చుబరలేకుండా పరిశుభ్రపరచును. ఆధునికులై వుండండి. కల్పక నుపయోగించి, బట్టలుతుకు శ్రమ నేవిధంగా తగ్గిస్తుందో చూడండి.

Kalpaka WASHING SOAP
KALPAKA SPECIAL BAR
KALPAKA OIL MILLS LIMITED
EDACOCHI P. O.
FAS-388

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు: శ్రీపాద లచయ్య, బి.ఏ., హాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్సు, పో. బా. నెం. 4. కాకినాడ.

రిజిస్టర్డు నెం. 8323
REGD. CHEETA 8323
TRADE MARK
SOAP
PALACE SOAP WORKS
No. 9, Acharappan St., G.T. Madras

"చీటా" సబ్బులను ఎల్లరును ప్రత్యేకించి మన దేశపు స్త్రీలును మరియు మగవారును ఉపయోగించండి. అది మన దేశపు తయారు. కేవలం స్వదేశీ సరుకు కొనుట మన కర్తవ్యము.

భారతప్రభుత్వము
డిస్పోజల్సు

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు),
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

1948-వ సంవత్సరము డిసెంబరునెలకు వేలం ప్రోగ్రాము దిగువ చూపబడినది. వీరువిధముగ తెలిపినవే తప్ప, అన్ని వేలములు ఉదయం 10 గంటలకు ప్రారంభింపబడును.

సీరియల్ నెంబరు.	తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారుని పేరు
1.	22-12-48	ఎం. ఇ. ఎస్. స్టోర్ యార్డు, మండపం.	మిగిలిపోయిన షెడ్ లాహోర్ ఎలెక్ట్రికల్ ఫిట్టింగులు, పైపులు, శానిటరి పరికరములు వగైరా.	మెసర్సు వారి అండు కో, మదరాసు.
2.	23-12-48	ఓ సెంటరు. బెంగుళూరు.	మిగిలిపోయిన 4 గాలను, తె. ఒ. పైపు టిన్నులు-నేతిప్యాకింగులు	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
3.	23-12-48 (3 P.M.)	డిస్పోజల్సు డిపోలాం మద్రాసు.	ఇంజాల్వేజి త్రాస్లు.	మెసర్సు ముర్రే అండు కో, మధరాసు
4.	24-12-48	పటుల్లోరోడ్ గోడౌను, మౌంట్‌రోడ్, మద్రాసు.	మిగిలిపోయిన కామోఫ్లేజి నెట్లు, రాగి హ్యూజులు, పులెక్రాస్ గుర్ద, లాముడెని Gr. 2 గ్లాసులు.	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు
5.	24-12-48 (3 P.M.)	మెడికల్‌స్టోర్ డిపో, మద్రాసు.	మిగిలిపోయిన జింకు క్లోరైడ్.	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.
6.	27-12-48	ఇ. ఎస్. డి. అవడి.	మిగిలిపోయిన కట్టెడ్లు (రోలింగ్ బోల్టు) పెద్దవి & చిన్నవి.	మెసర్సు వారి అండు కో, మదరాసు.
7.	27-12-48 (3 P.M.)	నెం 4 ఆర్. ఎస్. డి. అవడి.	మిగిలిపోయిన పిపూకాలు, క్రేటులు.	మెసర్సు వారి అండు కో, మదరాసు.
8.	27-12-48	ఆర్. ఐ. ఎస్. స్టోరు డిపో, విశాఖపట్టణం.	మిగిలిపోయిన స్క్రాపెల్ 30 టన్నుల అల్టిమ్యులేటెడ్ టాంక్ ట్రాన్స్పోర్టరు, యూనివర్సల్ ఇంజన్ స్టాండ్. శాల్వేజి డేవిట్ వ్లంజపీలు ఫుల్లీ ఇన్ షిప్ వగైరా.	మెసర్సు గ్యాలి అండు కో, మదరాసు.
9.	27-12-48 2.30 P.M.	ఎవాక్యూ ట్రాన్సిట్ క్యాంపు. విశాఖపట్టణం	మిగిలిపోయిన చెర్రాబెట్ ట్రక్కు.	మెసర్సు గ్యాలి అండు కో, మదరాసు.
10.	28-12-48	ఎం. ఇ. ఎస్. దంపు, కాకినాడ.	మిగిలిపోయిన రెంటీలు, షాకిల్సు, ఇతర పరికరాలు పనిముట్లు.	మెసర్సు గ్యాలి అండు కో, మదరాసు.
11.	28-12-48 (3 P.M.)	కె. ఎస్. టి. కార్పొరేషను, కాకినాడ.	మిగిలిపోయిన ఎం. ఎస్. బోల్టులు మరలు 18 టన్నుల.	మెసర్సు గ్యాలి అండు కో, మదరాసు.
12.	28-12-48 29-12-48	శాల్వేజి యార్డు డిపో, అవడి.	శాల్వేజి మూడు లాంచీలు అయిటములు.	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.

సూచన: 1. వేలమునకు రెండురోజులు ముందుగా స్థలమునందు సరుకులు పరీక్షించుకొనవచ్చును.
2. వివరములకు ఆయా వేలముదారులకు వ్రాయుడు.

నూనెకొరకు యిక్కడ ఆగండి ఎందుకంటే—

Mobiloil

మోబిలాయిల్ ఎక్కువకాలము వస్తుంది

నూనెకగు ఖర్చును తగ్గించాలంటే మీరు శ్రేష్ఠతమమైన నూనెను—మోబిలాయిల్‌ను వాడండి. 82 సంవత్సరములుగా ప్రపంచమంతటిలోను లూబ్రికేషన్‌లో అగ్రగణ్యులగు స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ వారి మోబిలాయిల్ అధికకాలము నచ్చును ప్రతి పైటు మోబిలాయిల్ మీ కారును బలిష్ఠయముతో ఎక్కువ మైళ్లు చక్కగా పోవునట్లు చేయును.

మోబిలాయిల్‌లో స్వాభావికమగు నూనె గుణము అధికముగాకలదు. అది ఆరుపదలను బాగా ఆపును. స్వల్పక్లియరెన్సు కలిగిన హైస్పీడ్ హైకంప్రెషనుగల ఇంజన్లలో కలుగు తడ్పును చాలావరకు తగ్గించును.

మీకు నూనె కావలిస్తే మోబిలాయిలే కావలెనని కోరుట మీకు చాలా లాభకరము. మోబిలాయిల్ వర్తకులవద్ద ప్రపంచమంతెల్లా శ్రేష్ఠతమమగు ఈ ఇంజిన్ లూబ్రికెంటు మీకు లభించగలదు.

పాలు కాచు, గ్రాతిని కాచు, మీ కాపు నేడు బిలువగలదు. మోబిలాయిల్‌తో దానిని నిత్యమూ నుంచండి. బదులుకుండా వాడినచో అది మీకు ఎన్నో ఇబ్బందులు కలిగించి స్థిరిలాడుచు, మీ కారుయొక్క రేటుగ అత్యధికపు తెలను జాగ్రత్త పరచును.

అమ్మకపువారులు
స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(సెయిల్స్ అభివృద్ధి పరిమితము)
కొలంబో — కలకత్తా — కొలంబో — కరాచి
మద్రాసు — న్యూఢిల్లీ — రంగూన్.

MOBILOIL
మోబిలాయిల్—ప్రపంచమంతెల్లా అత్యధిక అమ్మకమగుట
మోటార్ ఆయిల్ —మీరు సరిపడు మోటార్ ఆయిల్

శతసంవత్సరములుగా అభివృద్ధితో అగ్రగణ్యులు

వారి వివరణను బట్టి . . .

"ఫీనువల్ల మీకేమి ప్రయోజనము?" అనే ప్రశ్నకు ఇంగో కొన్ని జవాబులు

1. విద్యార్థులయిన మీకంతను బాగా ప్రతికటానికి అవసరంతో లోపలి నెట్టబడానికి పవ్యగలంత తేడావున్నది.
2. తెల్ల రాయి మేసిన్న గుమాస్తా బాధపడుచు కర్రలు మైన పాపరము.
3. వ్యాపారస్తుడు జయప్రదముగ పార్వ వ్యాపారము చేయగలరు.
4. వృద్ధుడు తన ఆత్మగౌరవము, స్వేచ్ఛను కంబెట్టు కొనవచ్చును.
5. అర్థిక వేత్త దేశ సౌభాగ్యమునకు మూలాధారము.

కీటికం, అగ్ని, నౌకా, ప్రమాదములు, ఎయిర్ క్రాఫ్ట్, ఎయిర్ ప్యాసెంజర్లు, మోటారుబండ్లను మూడవపార్టీ రిస్కులకు వీమావ్యాపారం నిర్వహింపబడును.

రూబీ జనరల్
ఇన్సూరెన్సు కంపెనీ లి॥
హెడ్ ఆఫీసు: 21, కన్నాట్ ప్లేస్, ఢిల్లీ

మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి.
కోయంబత్తూరు ఆఫీసు: అవర్ బిల్డింగు, వెస్టు టిహాల్‌రోడ్.
తమిళనాడు ఆఫీసు: 17, సిన్నకడై వీధి, శివస్వాదులం పోస్టు, తిరుచ్చినాపల్లి. ఏలూరుకు ఏజంట్లు: చిమలాదాస్ దేశాయ్ & కో. పోస్టుబాక్సు నెం. 374, మణిసూర్ బిల్డింగు, పెంటు జాపేట, కొండా. ఆంధ్రజిల్లాలకు ఏజంటు: శ్రీ ఎ. హెచ్. బి. రావదాన్, గవర్నరుపేట, విజయవాడ.

నోటీసు

ఇంకుమూలము [illegible] తేదీనుండి 9-12-1948 తేదీ నుండి మా ఎంప్లాయీసులోనుండి డిస్మిస్ చేయబడి యున్నారు. మా పరపున అతను చేయు దావా దేనికి మమ్ము బైండు చేయజాలదు.

1. పరమానంద దాస్ ఘోష్-దాస్ అండ్ సన్సు.
2. ఎన్సేబ్ అలీ. సి. బాబు దాస్ (DECD) అండ్ బి. గోవింద దాస్.
3. బి. గోవింద దాస్ (పర్సనల్. సోల్ ప్రొప్రయిటర్ అండ్ ఎగ్జిక్యూటర్)

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టులో
దావా నం. 5511 ఆఫ్ 1948

వాది: ఇస్మాయిల్ బేగ్, ప్రొప్రయిటరు, ఇస్మాయిల్ బేగ్ అండ్ కో.

ప్రతివాది: ఛాంద్ అబ్దుల్ కరీం సాహెబ్ అండ్ బ్రదర్సు.

బట్టలు అమ్మి డెలివరీ చేసిన బాకీతు రు 657-5-0 బు రాబట్టుకొనుటకు దేనిపై దావా మూడవ జడ్జీగారియెదుట 14-12-1948 తేదీ విచారణకు వాయిదా వేయబడినది. ఆరోజు ప్రతివాదులు హాజరుకానిచో, వారి పరోక్షమున దావా విచారింపబడును. ఇ. ఆర్. కృష్ణన్. 8-12-48. వాది తరపు అడ్వొకేటు.

రు. 500 బహుమతి

(గవర్నమెంటు రిజిస్టర్డు)

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుము. రంగులు వాడవద్దు. మా ఆయుర్వేద మూలిక 'సెంట్రల్ మోహిని హైయిల్' వాడుము. 60 ఏండ్లవరకు మీ నెరసిన వెంట్రుకలు నల్లగా నుండును. కంటిదృష్టి దాగుచుండును. తలనొప్పిని మాన్పును. వెంట్రుకలు కోద్దిగా నెరిస్తే రు2-8 బుడ్డి కొనండి. 3 బుడ్డి ఖరీదు రు 6-8; ఎక్కువగా నెరిస్తే రు 3-8 బుడ్డి వాడండి. మూడు బుడ్డి ఖరీదు రు 9/- తలంతా నెరిస్తే రు 5/-ల బుడ్డి వాడవలెను. మూడుబుడ్డి ఖరీదు రు 12/- ఇది పనిచేయలేదని రుజువుచేస్తే రు 500/-ల బహుమతి. నమ్మకానికి రు 0-1-6 స్టాంపులు పంపి గ్యారంటీ తీసుకొనవచ్చును.

Shri Djnrakshak Aushadhalaya,
No, 53, P. O. Titagar (24 Pargs)

ఉపాధ్యాయ క్యాలెండరు

ఆంధ్రదేశంలోని ప్రముఖ విద్యావేత్తలు విజ్ఞాన ఘనులు అయిన వీరేశలింగం, లక్ష్మణరావు, గురజాడ, నిడుదవోలు, దామెర్ల రామారావు, ద్వారం, శ్రీశ్రీ, గాడిచెర్ల, బళ్లారి రాఘవ, మల్లంపల్లి గార్ల వగైరా చిత్రాలతో వారి జీవితాదర్శాలను నిరూపించే జీవితచిత్రణలో సరికొత్త ఆకర్షణలతో రెండు రంగులలో. వెలువడుతుంది.

పన్నెండు పేజీలు వెల పావల

వ్రతులకోసం త్వరపడండి: ఏజన్సీలవారికి 20% కమీషను యివ్వబడుతుంది: వెంటనే కమీషను పోను డబ్బు పంపండి.

మేనేజరు-ఉపాధ్యాయ, విజయవాడ.

సేలం నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

1890 ఇండియన్ రైల్వేస్ ఆక్టు 9 సెక్షన్ 55, 56 క్రింద సేలము అమ్మకపు నోటీసు.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, మద్రాసు సాల్టు కాంట్రాక్టర్లలో డెలివరీ కాకుండ యున్న 18 ప్యాకేజిల ఎక్సు పెల్లర్ మెషినరీ భాగములు 1948-వ సం॥ డిసెంబరు 21-వ తేదీలో గా కక్షైనీ రైల్వేకు యివ్వవలసిన చార్జీ లన్నియు చెల్లించి డెలివరీ తీసుకొనక పోయినయెడల సదరు తేది పగలు 12 గంటలకు అవి బహిరంగ వేలములో అమ్మబడును. సరుకుల కండిషను గురించి తృప్తిపడుటకు కొనదలచినవారు వాటిని సాల్టు కాంట్రాక్టరు వద్ద ఎప్పుడైనను వేలమునకు ముందుగా సాల్టు కాంట్రాక్టరు గుడ్సు షెడ్జంటుకు తెలియపరచి తనిఖీ చేసుకొనవచ్చును. అట్టి తనిఖీకి అనుమతి యివ్వవలసినదిగా గుడ్సు ఏజంటుకు యిన్స్ట్రక్షన్సు యివ్వబడినవి.

కక్షైనీ మెంటు: ఇన్వాయిస్ నం 18 ఆఫ్ 15-4-1947—18 ప్యాకేజీలు ఎక్సు పెల్లర్ మెషినరీ భాగములు.

పంపినవారి పేరు: పంజాబ్ యింజనీరింగు కార్పొరేషన్ లి॥

కక్షైనీ పేరు: సెల్టు.

మరలు: నగరు వెల్లింపు.

పూట అయినతరువాత, వివరణలో హెచ్చుతగ్గులు గాని ఏ కారణంవల్ల గూడ కొనుగోలుదారు, డబ్బు చెల్లించుటకుగాని, సరకులు డెలివరీ తీసుకొనుటకు గాని నిరాకరింపగూడదు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
7-12-1948 మద్రాసు.

రేవలోక్వెల్
ఉన్నపెగలకు గంటలలోగుణము
ఈకరవారశిరాజమండ్రి

భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నెల్లన 5-వ తేదీన గ్వాలియర్‌లో గజరాజా మెడికల్ కాలేజీకి ప్రారంభోత్సవము జరుపుచున్న దృశ్యం.

డిసెంబరు 6-న ఢిల్లీలో ప్రారంభమైన అంతర్దేశీయ సమావేశములో పాల్గొనుచున్న పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు గులాం మహమ్మద్; భారత ప్రతినిధి వర్గ నాయకుడు ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, చివర నిలిచిఉన్నవారు పాకిస్థాన్‌లో ఇండియా హై కమిషనర్ శ్రీ ప్రకాశ్; అస్సాం ప్రధాని గోపీనాథ్ బార్డోలాయ్ గారిలు.

హైదరాబాద్‌లో అధికాహారోత్పత్తికి పంచవర్షప్రణాళిక

పురాతన డాముల పునరుద్ధరణకు వ్యవసాయశాఖాధికారుల ఉత్తరువు

హైదరాబాద్, డిసెంబరు 8: సంస్థానములో అధికాహారోత్పత్తికిగాను మిలిటరీ ప్రభుత్వ వ్యవసాయ శాఖవారు పంచవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచేసినారని తెలియుచున్నది.

మంచి విత్తనములు, ఎరువులు, యితర వ్యవసాయ సౌకర్యములు కలిగించుటతో ప్రస్తుతమున్న ఉత్పత్తిని పెంపుచేయుట, ధనపు పంటల బదులు క్రమేణా ఆహార పంటలను పండించుట, ఆహార ఉత్పత్తికిగాను బంజరుభూములను ఉపయోగించుట పైప్రణాళికలో సూచింపబడెను. ఎరువులు, విత్తనములు, నిలవఉంచుటకు సౌకర్యములు కల్పించవలెననికూడ సూచింపబడెను. రవాణాసౌకర్యాలను గురించి కూడ ప్రణాళికలో తెలియజేయబడెను.

పురాతన డాములను పునర్నిర్మించుటకు వ్యవసాయ శాఖవారు ఉత్తరువులు జారీ చేసిరి. ఇందువలన అదనంగా కొంతభూమి సాగులోనికి రాగలదు.

హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఆఫీసుల్లో టెలిప్రింటర్లు

పత్రికా టెలిగ్రాములు మొదలైన పొడుగుపాటి తంతివార్తలను అతి త్వరితగతిని పంపించివేయుటకు వీలుగా హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఆఫీసులలో టెలిప్రింటర్లను ఏర్పాటుచేయు విషయమును గురించి యిక్కడి తంతి తపాలా శాఖాధికారుల పరిశీలన జరుపుచున్నారు. తపాలా శాఖలోని ఫిర్యాదులను విచారించుటకును ఒక ప్రత్యేకోద్యోగి నియమింపబడబోవుచున్నాడని తెలియుచున్నది. త్వరలో హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఒక పోస్టాఫీసును, నగరంలో 10 ఆఫీసులు ఏర్పాటు చేయబడును.

సంస్థాన రైల్వే ఉద్యోగుల సంఘం సమ్మెబాట

నిజాం సంస్థాన రైల్వే ఉద్యోగుల సంఘంవారు 1949జనవరి 1వ తేదీని సమ్మెబాటు తీసుకొనుటకు నోటీసు నిచ్చియుంచుకొనిరి.

"అంతర్జాతీయ వార్తాసంస్థ" నిలిపివేత

హైదరాబాద్‌లో "అంతర్జాతీయ వార్తా సంస్థ" అను పేరుతోఉన్న ఒక వార్తాసంస్థ మిలిటరీ ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం నిలిపివేయబడినది. కరాచీలోనున్న "ముస్లిం ప్రపంచ వార్తాసంస్థ"ను నడుపుచున్నవారితో సంబంధం గలవారే "అంతర్జాతీయ వార్తాసంస్థ"ను కూడ నడుపుచున్నారు. ఇది స్థానిక ఉర్దూ పత్రికలకు అసత్యములతో నిండిన వార్తలను అందించుచుండెడిదట.

చౌదరీ వద్దకు పెడ్యూల్డు తరగతుల వారి రాయబారం

హైదరాబాద్, డిసెంబరు 8: "సంస్థానంలోని పీడిత ప్రజానీకం యొక్క అభివృద్ధికి మిలిటరీ ప్రభుత్వం కృషి చేయగలదు. సంఘ విద్రోహుల చేతిలో వారు బాధలు పడుట ప్రభుత్వం సహించదు." అని హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరీగారు, షెడ్యూల్డు తెగలవారు మెమొరేండమ్ వారు ప్రేమకుమార్ నాయక్ త్వానతన వద్దకు నేడు రాయబారంగా, హామీయిచ్చిరి. షెడ్యూల్డు తరగతుల వారు దుర్భర యాతనలను భవించుచున్నారనీ, వారిని మిలిటరీ, పోలీసు మొదలైన ఉద్యోగములలోకి తీసుకొనవలసిందనీ రామబాబులు మిలిటరీ గవర్నరుకు నివేదించినట్లు తెలియుచున్నది.

గాంధీస్మారక నిధికి సంస్థాన జాగీర్దారు విరాళం

గాంధీజీ స్మారక నిధికి హైదరాబాద్ సంస్థానములో నవాబ్ బహదూర్ యార్ జంగ్ అను ఒక పెద్ద జాగీర్దారు 10 వేల రూపాయలు విరాళ మిచ్చెను.

కాశ్మీర్‌లో మన సేనలు రాజౌరీనుండి 45 మైళ్లు ముందుకు చొచ్చుకొని వెళ్ళి నవంబరు 20 న పూంచి పట్టణముపై శత్రుముట్టడిని భేదించగలిగినవి. పర్వత ప్రాంత యుద్ధనిర్వహణ చరిత్రలో ఈవిజయము చిరస్మరణీయమైనది. పూంచి పొలిమేరలోని 'షలోత్రి' పర్వతాగ్రతక్షణకై భారతసేనలసరసన సాహసోపేతముగ పోరాడుచున్న జమ్మూ కాశ్మీర్ సంస్థానసైనికులను చిత్రంలో చూడవచ్చును.

లాయకాలీ మంత్రివర్గంపై తీసుకొనే చర్య పక్షంరోజులలో నిర్ణయం

పోలీసు డి. ఐ. జి. గా నగర్వాలా పదవీస్వీకారం: కాశింరజ్వీ నేరాలదర్యాప్తు త్వరితగతి

(స్వకీయవిలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 10: లాయకాలీ మంత్రివర్గంపై ఏమి చర్య గైకొనవలెనో ఒక పక్షము రోజులలో నిర్ణయమగునని తెలియవచ్చినది.

కాశిం రజ్వీపై చార్జిషీటు తయారగుచున్నట్లును, షోయిల్లాఖాన్ హత్య, తదితర నేరములు ఇతనిపై ఆరోపింపబడునని తెలిసినది. మహాత్మాగాంధి హత్యాధిక్షేపం సందర్భమున ప్రధానదర్యాప్తు ఉద్యోగిగ పనిచేసిన ఎ. జి. నగర్వాలా మొన్న నిచ్చటికివచ్చి, హైదరాబాద్ స్పెషల్ డ్యూటీ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవి వహించెను. ఈయనరాకతో షోయిల్లాఖాన్ హత్యవిషయమై దర్యాప్తు త్వరితముగా జరుగునని తెలిసినది.

భారతప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆడిషనల్ డెవలప్‌మెంటు కమీషనరు మాయాదయాల్ సంస్థాన వ్యవసాయ స్థితిగతులు అవగాహన చేసికొనని ఎత్తము హైదరాబాదు వచ్చెను. ఇతడిచ్చట 5 రోజులుండును. శనివారమునాడు నిజామాబాదు వెళ్ళునని తెలిసినది. 14 వ తేదీ కీయనతో ఢిల్లీ చేరునని తెలిసినది.

ఆహారధాన్యాల నాణ్యత విధానములో మార్పు

ప్రభుత్వము, ఆహారధాన్యముల నాణ్యత విధానములో మార్పులు చేయుటకు నిశ్చయించినట్లు తెలిసినది. సంస్థానములో ఈ లెవీ విధానము 1943 అక్టోబరులో అమలులోనికి వచ్చెను. ఈ విధానము ప్రకారము ప్రతి రైతు తన పంటలో, బొత్తిగా పండక పోతే తప్ప, కొంతభాగమును విధిగా ప్రభుత్వమునకు విక్రయించవలసి వచ్చెను. రైతు కనీసావసరములు పరిగణింపబడలేదు. చిన్న రైతులు కూడ ఇందుండి మినహాయింపబడలేదు. ఒక ఎకరం చెక్కఉన్నవాళ్లు కూడ ఎకరానికి 4 మన్నెల ధాన్యం ఇవ్వవలసి వుండెను.

ఇప్పుడు చేయబడిన మార్పులవలన రైతులకు నికరముగా ప్రయోజనముండును. గ ఎకరములు మెట్ట, ఒకఎకరం బంగాణీల రైతులపై లెవీవుండదు. కేవలం బంగాణీ ప్రత్యేకల సందర్భములలో 3 ఎకరాలవరకూ ఉన్నవారిపై లెవీవుండదు. రైతులకు గిట్టుబాటగు గరలీధ్వనిని తము, గత సంవత్సరం కంటె ధాన్యమునకు పర్యా 1 కి రూ 6/-లు జొన్నలకు పర్యా 1 కి రూ 3/-లు ధరలు హెచ్చింపబడినవి. బోనస్ పద్ధతి తీసివేసితి. సొమ్ము త్వరగా సులభముగ, శీఘ్రముగ ముట్టునట్లు ఏర్పాట్లు చేయుచున్నారు. ప్రతి తాలూకా కేంద్రములోనూ సొమ్ముఇచ్చు ఏర్పాట్లు జరుగుచున్నవి. లెవీ ధాన్యము నిల్వచేయుటకు ఇప్పుడు సంస్థానమందంతటా మొత్తం 300 గిడ్డంగులు ఉన్నవి.

ఎగుమతి వస్తువులపై అదనపు సుంకము

ఎగుమతి వస్తువులపై అదనపు సుంకము విధించుటకును, ఈ సుంకము ఎగుమతి చేయువానిపైనే పడుటకు చేయుటకును ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలిసినది. ఇంతవరకూ ఎగుమతి వస్తువులకు స్టేటు బాంకుకు అప్పగించడము జరుగుచున్నది. ఇక అప్పటి పద్ధతి పోవును. సుంకపు రేట్లు వస్తువులనుబట్టి ఉండును. పత్తి, చమురు విత్తులు ఎగుమతిపై లాయకాలీ మంత్రివర్గము విధించిన నిర్బంధములు వర్తకులకు భంగముగ ఉన్నందువల్ల ఈ చర్య తీసికొనబడెను.

సంస్థానమునందలి పారిశ్రామికవాడలలో పమ్మెలు నివారించుటకుగాను, ప్రభుత్వకార్మిక శాఖవారు, బొంబాయి పారిశ్రామిక సంబంధాలనట్టము ననుసరించి ఒకబిల్లును తయారుచేసినట్లు తెలిసినది.

కమ్యూనిస్టు ముప్పు

నిజాం, మద్రాస్ ప్రభుత్వోద్యోగుల చర్చలు

విజయవాడ, డిసెంబరు 10: నిజాం సంస్థానములోని నల్గొండ, వరంగల్లుజిల్లాలలోనూ, వాటి నానుకొని ఉన్న చెన్నరాష్ట్రపు కృష్ణా గుంటూరు జిల్లాలలో సరిహద్దులలోనూ ఈ మధ్య హెచ్చుమీరిన కమ్యూనిస్టు దురాగతాలను తుదముట్టించుటకు ఉభయ ప్రాంత ప్రభుత్వములు సమష్టిగా, పోలీసుతో వ్యవహరించబోవుచున్నవని తెలియుచున్నది.

ఇందు నిమిత్తము రేపు, 11 వ తేదీ, ఉదయం 11 గంటలకు ఖమ్మంమెట్టులో హైదరాబాదు సంస్థాన, కృష్ణా, గుంటూరు జిల్లాల అధికారుల ఉత్సవసమావేశ మొకటి జరుగుచున్నది. హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. వి. పాత్రో వరంగల్లు, నల్గొండ కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఈ సమావేశంలో పాల్గొనుచున్నారు. వీరు కాక చెన్నరాష్ట్ర ప్రభుత్వం తరపున, పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ పరోదాకు తుల్యమైన, రాష్ట్ర ప్రత్యేక సాయుధ పోలీసు దళాధిపతి డి. ఎల్. బరల్ ఈ సమావేశమున పాల్గొనుచున్నాడు. (ఈతరం 1500 మంది ప్రత్యేక సాయుధ పోలీసులతో, నిజాం కమ్యూనిస్టులు సరిహద్దులలోని భారతి పోరులపైనా, పోలీసు కేంద్రములపైన జరుపుచున్న దుండగములు నరికట్టుటకు నియమింపబడెను.)

రేపు జరుగనున్న సమావేశమునకు ప్రాతిపదికగ గతి మంగళవారమునాడు, ఈ జిల్లాలను జిల్లాల అధికారులు బరల్ అధ్యక్షతను సూర్యాపేటలో ఒక సమావేశము జరిగెను. అచ్చట కమ్యూనిస్టు ముప్పును అరికట్టుటకు ఒక పథకం రూపొందించి అమలుపరచబడెను. రేపటి సమావేశములో దానిని పరిశీలించి నికరమైన పథకం తయారుచేసెదరు. ఈ సమావేశము విజయవాడలోనే జరుపవలెనని మొదట అనుకొనినప్పటికిని, తుదిక్షణములో ఖమ్మంమెట్టులో జరుపుటకు నిశ్చయించిరి. గవర్నరు విశాఖపట్నం జిల్లాలో పర్యటన చేయుచున్నందున ఉత్తరప్రాంత పోలీసు డి. ఐ. జి. పార్థసారథి అయ్యంగారు ఈ సమావేశమునకు హాజరుకాలేకపోవుచున్నారని తెలిసినది.

బరల్ మలబారులో కమ్యూనిస్టులను అణచివేసి, వారి పన్నుగడలను విచ్ఛిన్నము చేయుటలో నిపుణుడని చేగియం నివని హైదరాబాదు ప్రభుత్వముకూడ ఈకమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు సంవర్ధనమున నరంగ్లు, నల్గొండ జిల్లాలకు ఉపయోగిని ప్రత్యేకోద్యోగిగ నియమించునని తెలిసినది. (స్వ. వి.)

ఇండియన్ రిపబ్లిక్
[ఆంగ్ల స్వతంత్రజాతీయ దినపత్రిక]
ప్రొప్రయిటర్సు: శుభోదయా పబ్లికేషన్సు లిమిటెడ్,
నెం. [illegible] రోడ్డు, మద్రాసు 6.
చైర్మన్: శ్రీ పట్టాభిసీతారామయ్యగారు.
మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ రాజా R. S. R. కనకారావు బహదూర్ (జాట్పోలిరాజా) గారు.
ఎడిటర్: శ్రీ చాలి వంకట సూర్యనారాయణగారు.
ఏజంట్లు కావలెను.
ఆంధ్రులు అనుసరించి ఎదురుచూస్తూ చిరకాలంనుండి వేచియున్న ఆంగ్ల స్వతంత్రజాతీయ దినపత్రిక "ఇండియన్ రిపబ్లిక్" నూతన సంవత్సరంలో సర్వత్రా వెలువడుతోంది.
గ్రామాలకు కట్టకలిగిన ఏజంట్లు త్వరపడండి.
ఏజంట్లు ప్రకటనదారులు చందాదారులు సరస్పాండెంట్లు షరతులకు వ్రాయండి.

"ప్రిఫెక్టు"
మీకు వీటినన్నిటిని చేకూర్చగలదు....
గట్టితనము - మితవ్యయము
నమ్మకము - ప్రయాణసౌఖ్యము
అపైన ఉత్తమసేవ

ఏ లక్షణములచే ఫోర్డు 10 హెచ్. పి. తేలికకార్లలో అమూల్యమైనదైనదో ఆ లక్షణములన్నిటిని కలిగి, ఇంకను అనేకమగు క్రొత్త మెరుగులతో "న్యూస్టయిల్" ప్రిఫెక్టు నేడు వచ్చియున్నది.

ఎంత కఠినమైన సర్వీసులోనైనను దీర్ఘకాలము నమ్మకముగ నిలువబడుట, పనిచేయుట యందును, సౌకర్యమునను ఉన్నత ప్రమాణము - ఇవి ఫోర్డు సంకరు సాంప్రదాయక లక్షణములు. ప్రిఫెక్టులో ఇవి పూర్తిగ ఉన్నవి.

ఈ కారును మీ సమీపపు
ఫోర్డు డీలర్లవద్ద చూడుడు.

ఇండియా లిమిటెడ్ వారు తయారుచేయుచున్న [illegible] తెప్పించుకొనుడు.

ఫోర్డు మోటార్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
అసెంబ్లీ ప్లాంట్సు:
బొంబాయి — కలకత్తా — మద్రాసు.

సుధాచంద్రిక
అన్ని రోగములకు ఒకటిరోజులో గుణము
చిరకాలమునుండి ఖ్యాతి
రాజమండ్రి

కాశ్మీర్
అన్నిదగ్గులకు మోహమైనది
గిరిజా & కో, రాజమండ్రి

గంటల పంచాంగం

నల్ల ధాత్రి సం॥ మార్గశీర్ష శు॥ దశమి 1948 నవం॥ డిసెంబరు 11 శనివారం సూ॥ రు॥ గం॥ 6.29 సే॥ గం॥ 9.12 వర్జ్యం ప 7.57 ల 9.48 కు.

శు॥ ఏకాదశి డిసెంబరు 12 ఆదివారం ఆ ఏకాదశి ప 8.5 అర్వా॥ రా॥ 11.6 వర్జ్యం సా॥ 6.47 ల 8.30కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ మార్గశీర్ష శు॥ దశమి శనివారం

ప్రాథమిక హక్కులరక్షణ

రాజ్యాంగములో ప్రాథమిక హక్కులను పేర్కొనుట ఒక ఎత్తు. వాటికి భంగము రాకుండ అమలు జరుపుటకు రక్షణలు ఏర్పాటు చేయుట మరొక ఎత్తు. డా॥ అంబేద్కరుగారు గురువారమునాడు తమ ప్రసంగములో తెలిసినట్లు, నట్టి ఉత్కృష్ట ప్రకటనవల్ల ప్రయోజనము లేదు. అవి భగ్నము కాకుండ ప్రతిక్రియలుకూడ నుండవలెను. అపుడే ప్రాథమిక హక్కులకు ప్రయోజనముండగలదు.

అయితే డా॥ అంబేద్కరుగారు తాము ఉట్టంకించిన, ఈ సూత్రమును భాషాయుత అల్పసంఖ్యాకులు ప్రాథమికవిద్యను మాతృభాషద్వారా అభ్యసించు హక్కు విషయమున వర్తింప చేయుటకు అంగీకరింపలేక పోయిరి. ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించుట తప్పనిసరి అని సర్వత్రా అంగీకరించినట్లు ఆయనఒప్పుకొనెను. లేనిఎడల ప్రాథమికవిద్య అర్థరహితమనెను. కాని, ఆ సదుపాయమును భాషాయుత అల్పసంఖ్యాకులకు ప్రాప్తింపచేయు రక్షణను ప్రాథమిక హక్కులందు చేర్చుటకు సమ్మతించలేదు. ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి గలవారు దేశములో ఏ ప్రాంతమునందుండినను, వాటిని సంరక్షించుకొనుటకు హక్కు కలిగియుండురనీ, విద్యాసంస్థలందు, మత, కుల సంఘ భాషాభేదములను పురస్కరించుకొని, ప్రవేశమును నిషేధించుటకు వీలులేదని అల్పసంఖ్యాకుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన, (రాజ్యాంగములోని) 23-వ నిబంధన తెలుపుచున్నది. విద్యా సంస్థలందు ప్రవేశమునుగురించిన భాగము సంతృప్తికరమైన దనుటకు సందేహము లేదు. కాని ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించుటకు తప్పనిసరిగా అవకాశము కల్పించు సదుపాయము లేనపుడు, నిబంధనలో మొదటి భాగమువల్ల ఆచరణలో రాగల ప్రయోజనమునున్న, ఒక ప్రాంతములో భాషారీతిగ, అల్పసంఖ్యాకులైనవారు, తమ పిల్లలకొరకు ప్రత్యేకపాఠశాలలను నిర్మించుకొనిన ఇబ్బంది లేదు. కాని ఆస్థితిలో లేనివారు ఇబ్బంది పడవలసినవారే కదా? ఇది మద్రాసులోనే అనుభవమునకు వచ్చినది. తమ పాఠశాలలందు తగినంతమంది తెలుగు పిల్లలు లేనిని, అందువల్ల తెలుగు బోధనా సౌకర్యములు సన్గించితిమని, మద్రాసులో పాఠశాలలనిర్వాహకులు అనేకులు తెలిపియుండుట అందరెరిగిన విషయము. చేస్తే కూడనోట మాతృభాష బోధన లేని పాఠశాలలకు పంపవలసి వచ్చినది. రాష్ట్రప్రభుత్వము పంపు మిరాజన సంఘమునకేగా జ్ఞాపకము ప్రకటించలేదు. నేటి ప్రయోజనము ఏమైనయుపదేశ వచ్చేసంవత్సరము నిబంధనగిలదనునది కూడ అనుమానము. ప్రత్యేక భాష, లిపి యున్న విద్యార్థులు సంఖ్యతగినంతయుండియున్న మాతృభాషలో వారికి ప్రాథమిక విద్యనభ్యసించు సౌకర్యముండవలెనను శ్రీలాహిరీగారి సవరణను డా॥ అంబేద్కరుగారు తిరస్కరించుట విచిత్రము. ఆ సవరణను అంగీకరించక పోవుటవల్ల, మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించవలెనని, భాష, లిపులు సంరక్షించుకొనుటకు అధికారముండవలెనని చెప్పుట కేవలము సదుద్దేశముతో కూడిన ప్రకటన మాత్రమే కాగలదు.

గురువారముతో రాజ్యాంగ పరిషత్తు ప్రారంభమై రెండు సంవత్సరములైనది. అనాడు ప్రాథమిక హక్కులను ఆమలు జరుపుటకు రక్షణలు గురించిన రాజ్యాంగ నిబంధనను ఆమోదించుట యుక్తముగనున్నది. ఈ నిబంధన రాజ్యాంగమునకు, జీవగర్ర వంటిదని డా॥ అంబేద్కరుగారు వర్ణించుటలో అతిశయోక్తి ఏమాత్రమును లేదు. ప్రాథమిక హక్కులకు భంగము కలిగినపుడు దాని నివారణకు సుప్రీము కోర్టునకు విజ్ఞప్తి చేయుటకు దీనివల్ల, అధికారము ప్రాప్తించుచున్నది. ఆ విధముగ సుప్రీముకోర్టు ప్రాథమిక హక్కులను కాపాడగలదన్నచున్నది. ఈ హక్కుల విషయమున, ఈ సంఘము ఆ సంఘము అను తారతమ్యము లేదు. పేరు లైనవారందరికీ ఒకేవిధమైనహక్కులుండగలవు.

దేశమునకు ప్రమాద పరిస్థితి ఏర్పడినపుడు ఈ ప్రాథమిక హక్కులను కొంతకాలము పరిమితముచేయుట తప్పనిసరి అగును. అప్పుడుకూడ అన్ని హక్కులను కాక కొన్నిటినిమాత్రమే తాత్కాలికముగ ఉపసంహరించుట జరుగును. ఇలా ఉపసంహరించుటకు యూనియన్ అధ్యక్షుడికి అధికారముండకూడదని కొందరు సభ్యులు వాదించుట అసాధారణముగ కనుపడక మానదు. వారి వాదనలకు డా॥ అంబేద్కరు, శ్రీ ఎన్. జి. రంగాగారు తగిన సమాధానములు నిచ్చిరి. అవాంతర పరిస్థితిలో ప్రాథమిక హక్కులకు తాత్కాలికముగ ఉపసంహరణ జరిగినప్పుడు, సుప్రీముకోర్టునకు విజ్ఞప్తి చేయుహక్కును తొలగించుటకు ఏ శాసనసభకు అధికారము లేదు. అలాంటి శాసనము చేయవలెననిన రాజ్యాంగమునే మార్చవలసియుండును. డా॥ అంబేద్కర్‌గారు చెప్పినట్లు సుప్రీము కోర్టుకు అప్పీలుచేయు హక్కు ఉండుటే పెద్దరక్షణ. దేశశ్రేయస్సు అన్ని హక్కులకు అన్ని సందర్భములందు మించినది.

రాజాజీ జన్మదినోత్సవము: అర్చనలు: అభిషేకములు

సేలం, డిసెంబరు 8: కర్నూలు జిల్లా రాజాజీ 70-వ జన్మదినోత్సవము గానేడు, ఇచ్చట ఆయన మిత్రులు, అభిమానులు [illegible] శ్రీ కోదండస్వామి ఆలయములో అభిషేకము, ఆరాధనలు జరిపిరి. వాయుంత్రము మిత్రబృందము చిన్న సమావేశము కూడ జరిపెను.

తిరుచిరాపల్లి సుప్రసిద్ధాలయములో కూడ నిన్నటి అభిషేకములు, అర్చనలు జరిపి రాజాజీ దీర్ఘాయువుకొరకు కోరబడెనని ప్రార్థనలు చేసిరి.

రాష్ట్రపతి పట్టాభికి ఆంధ్రకవుల గితాంజలి

సంపుటి కరణాకు ఏలూరు సాహిత్య మండలి కృషి

ఏలూరు, డిసెంబరు 9: జయపుర కాంగ్రెసు మహాసభలలో రాష్ట్రపతి పదవి నధిరోహించు శ్రీ సుయుమును శ్రీ గరాలు పట్టాభిరామయ్య పంతులుగారికి సమర్పించు నిమిత్తము ఏలూరు సాహిత్య మండలి వారు ప్రముఖాంధ్ర కవుల ఆశీర్వచనములను సేకరించి ఒక గ్రంథమును తయారు చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ గ్రంథము శ్రీ వోలేటి వెంకటశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, జి. జానకి, వేలూరి శివరామశాస్త్రి, ఏటుకూరి వెంకటనరసయ్య, పల్లెకుపు విశ్వేశ్వరరావు, ఆత్మకూరి నారాయణస్వాములు, మగునా పంతుల సత్యనారాయణశాస్త్రి మున్నగు పలువురు విఖ్యాతాంధ్ర కవుల అభినందన పద్యములతోను, చెరుకువాడ వెంకట నరసింహం పంతులుగారు రచించిన పట్టాభిగారి పవ చిత్రముతోను, కళాత్మకములైన వివిధ లేఖా చిత్రములతోను, మిక్కిలి దర్శనీయముగా తయారగు చున్నట్లునూ తెలియుచున్నది.

జయపూరు కాంగ్రెసుకై ప్రత్యేక పోస్టాఫీసు

కొత్త బిళ్లలు - కొత్తముద్రలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: జయపూరు కాంగ్రెసుప్రభకు రాబోయే వేలకొలది జనుల అవసరాలకుగాను "గాంధీనగర్" లో స్థాపింపబడిన క్రొత్త పోస్టాఫీసు కొన్ని క్రొత్త మార్పులను తీసికొనుచున్నది.

స్టాంపులపై వేయబడే ముద్రలు పూర్తిగా భారతీయభాష (హిందీ)లోనే ఉండునట. "నెహరూ కాంగ్రెసు - జయపూరు" అని "ప్రపంచ శాంతియే స్వతంత్ర భారత ఆదర్శము" అని ముద్రింపబడునట.

ఈ పోస్టాఫీసులో రకరకాల, వివిధ దేశాల తపాలా బిళ్లలు, కొత్తవి, పురాతనపువి ప్రదర్శింపబడును. కోరినవారికి కవియివ్వబడునట.

గాంధీ స్మారక చిహ్నాల తపాలాబిళ్లలు కూడ ఇక్కడ నిలవచేయబడినవి.

ఈ పోస్టాఫీసు వ్యవహారములను, సన్నాహములను పరిశీలించుటకు తంతి, తపాలాశాఖ డైరెక్టరు-జనరలు కృష్ణప్రసాద్ గతరాత్రి జయపూరు వెళ్లెను. ఆయన రేపు తిరిగి ఢిల్లీ వచ్చును.

వివిధ స్థలాలనుండి జయపూర్‌కు ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: బొంబాయి, బరోడా, సెంట్రల్ ఇండియా, ఈస్టు పంజాబ్ రైల్వే అధికారులు ఢిల్లీ, అమృతసర్, ఫిరోజ్‌పూర్, ఆగ్రా, లక్నో, అహమ్మదాబాదులనుండి కాంగ్రెసు సభాస్థలమైన జయపూరును ప్రత్యేక రైళ్ళను నడుపుటకు అతిముఖ్యముగా సన్నాహములు ముగించుచున్నారని తెలియుచున్నది.

జయపూర్ కాంగ్రెసుకు అసఫాలీ ప్రయాణం

కలకత్తా, డిసెంబరు 9: ఒరిస్సా గవర్నరు అసఫాలీ, ఆయనభార్య అరుణ అసఫాలీ నేడు ఫ్రాంటీ ఎక్స్‌ప్రెస్‌లో కలకత్తా వెళ్ళిరి. జయపూరు కాంగ్రెసుకు హాజరగుటకు గవర్నర్ అసఫాలీ ఒక్కడే నేడు విమానంలో బయలుదేరుచున్నాడు.

ఒరిస్సా ప్రధాని హరికృష్ణ మహతాబ్ కూడా కాంగ్రెసుకు హాజరగుచున్నాడు.

జయపూర్ కాంగ్రెస్‌కు రాజాజీ హాజరుకారా?

న్యూఢిల్లీ, డిసెంబరు 7: కడపకు జనరల్ పి. రాజగోపాలాచారిగారు జయపూర్ కాంగ్రెసు సమావేశానికి హాజరుకారని తెలుస్తున్నది. రాజ్యాంగ రీత్యా దేశానికి అధ్యక్షుడవడం చేత, ఆయన ఏ రాజకీయపక్షానికి చెందరు. ప్రతినిధిగా ఆయన కాంగ్రెసు సమావేశంలో పాల్గొనుటకూడదు. అయితే, "గౌరవనీయుడైన అతిథి"గా రాజాజీ కాంగ్రెసుసమావేశాన్ని దర్శించవచ్చును. గ్లోబ్.

నాగపూర్‌నుంచి జయపూరుకు ప్రత్యేకరైలు

నాగపూరు, డిసెంబరు 8: సి. పి. రాష్ట్రంనుండి ప్రతినిధులుగా జయపూరు కాంగ్రెసుకు వెళ్లేవారిని డిసెంబరు 13 సాయంకాలం నాగపూరునుండి 10 పెట్టెల స్పెషల్ రైలును ఒకటి తీసుకొని పోవును. మద్రాసునుండి వచ్చేవుండిసూడా అదిలోనే ఉదయం నాగపూరును దాటిపోవును.

ట్రాన్స్‌జోర్డాన్‌తో అరబ్ పాలస్తీనా సమ్మేళన

అబ్దుల్లారాజుపై కైరో పత్రిక ఆరోపణ

కైరో, డిసెంబర్ 9: ఇప్పుడు అరబ్బుల ఆధీనంలోనున్న పాలస్తీనాను ట్రాన్స్‌జోర్డాన్‌తో కలిపివేయుచూ, హాషిమైట్ అను క్రొత్త రాజ్యమును సృష్టించి, అబ్దుల్లాను (ట్రాన్స్‌జోర్డాన్ రాజు) రాజుగా ప్రకటించుట, వచ్చే సోమవారం నాడు జరుగునని, ఈజిప్షియన్ పత్రికలు నేడు ప్రకటించినవి. ఈ కొత్త రాజ్యమును సృష్టించుటలో అంతర్గతం కెర్నో ఘాట్ పత్రికలో సూచించినట్లు అరబ్ పాలస్తీనాను ట్రాన్స్‌జోర్డాన్ తనలో కలుపుకొనుటేనని, కొంతమంది అభిజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

పాలస్తీనాకు రాజుగా ప్రకటించుకోవలసినదిగా కోరుచూ కడచిన వారం, జెరికోలో, పాలస్తీనా అరబ్ కాంగ్రెసు చేసిన తీర్మానమును, ఆమోదించుటకు ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ నిర్ణయమును, వచ్చే శనివారం నాడు సమావేశం కానున్న ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంట్ అనుమతించునని, అల్ మిస్రీ అను ఈజిప్షియన్ వార్తాపత్రిక ఒక వార్త ప్రకటించెను.

అబ్దుల్లాను పాలస్తీనారాజుగా ప్రకటించిన అనంతరం, ట్రాన్స్‌జోర్డాన్ మంత్రివర్గ పునర్నిర్మాణము జరుగునని, కొత్త మంత్రివర్గంలో, 15మంది మంత్రులందురని, వీరిలో 8 మంది అరబ్ పాలస్తీనా తరఫున ఉందురని "మిస్రీ" చెల్లడించెను. మిగతా అరబ్ రాజ్యములతో పాటు, ఈజిప్టు నూనా, ట్రాన్స్‌జోర్డాన్ రాజధానీనగరములో రాజకీయ పరిణామములను జాగ్రత్తగా కనిపెట్టుచున్నది.

హైఫానూనె రవాణా పైపులైను

లండన్, డిసెంబరు 9: హైఫా నూనె రవాణా పైప్‌లైనును తిరిగి తెరువవలసినదిగా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు ఇరాక్ ప్రభుత్వమును అడిగినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకడు నేడు తెలిపెను ఇంతవరకు ఇరాక్ ప్రభుత్వమునుండి దీనికి సమాధానము రాలేదనిగూడా యీయన చెప్పెను. క్రితం వేసవిలో పాలస్తీనా పోరాటము సందర్భములో హైఫాలో నూనె పరిశుద్ధము చేయు యంత్రాగారములు యూదుల కైవసమైనప్పుడు, యీ పంపుగొట్టముద్వారా నూనె రవాణా నిలిపివేయబడెను.

అమెరికన్ రాజధానిలో నీగ్రోల దుర్భరావస్థలు

వాషింగ్టన్, డిసెంబరు 9: అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజధానియైన వాషింగ్టన్ నగరంలో నీగ్రోలపై ఏవిధంగా విభేద విధానం అనుసరించబడుచున్నదీ, వారెట్టి దుర్భరావస్థలకు లోనగుచున్నదీ వివరించుచు, అన్ని తరగతులకు చెందిన ప్రముఖ పౌరుల సంఘ మొకటి నేడొక నివేదికను ప్రకటించినది.

"నీగ్రోల ఆరోగ్యము, విద్య అశ్రద్ధచేయబడుచున్నవి. ప్రైవేటు ఆస్పత్రులలో కొన్ని నీగ్రోల నసలు రానిచ్చుట లేదు. రానిచ్చినవి కూడ వేరువేరు భాగములలోనికి మాత్రమే రానిచ్చుచున్నవి. నీగ్రోలలో క్షయ వ్యాధి ప్రబలముగా నున్నది. ఉద్యోగములలో కూడ తెల్లవారికి పనికి రానివి. వారిష్ట పడనివి, నీచమైనవి మాత్రమే నీగ్రోలకు దక్కుచున్నవి. తెల్లవారి కళామందిరములు, సినీమాలు, హోటళ్ళు తదితర దుకాణాలకే నీగ్రోలను రానివ్వకవానిని స్పృశ్యులుగ పరిగణించుచున్నవి. నల్లవారి పైతాము యజమానులు మను భావమెప్పుడు జేర్చుకునో అప్పుడు స్వేచ్ఛ, హక్కులు, న్యాయము శూన్య మగును. ఈ భావము మిగతా చోట్ల కంటె రాజధానిలోనే ఎక్కువగా తోచుచున్నది. దేశమునకు రాజధానియైన నగరంలో సైనా కనీసం, మనం చెప్పేదాని నాచరణలో పెట్టవలెను." అని ఆనివేదిక ప్రకటించుచున్నది.

చర్చిల్‌కు బ్రెజిల్ ప్రభుత్వపు ఆతిథ్యం

రియోడిజనీరో (బ్రెజిల్), డిసెంబర్ 10: బ్రిటిష్ మాజీప్రధాని విన్స్టన్ చర్చిల్ ఏ ఆడ్డాలూ రాకుండా వుంటే బ్రెజిల్ ప్రభుత్వపు అతిథిగా వచ్చే ఆగస్టులో రియోడిజనీరో వచ్చుచున్నాడని ఇక్కడ అధికారికత్యా ప్రకటింపబడినది.

హంగరీ ప్రధానమంత్రి రాజీనామా

బుడాపెస్ట్, డిసెంబరు 9: హంగరీ ప్రధానమంత్రి లాజ్లో డిన్నేయెస్ నేడు రాజీనామా నిచ్చెను. అతని పార్టీ నిన్న నతనిని విమర్శించుచు "నిలకడ లేనివానిని తొలగింపవలె"నని ప్రకటించినది.

అతని స్థానానే ప్రధానికాగల వ్యక్తికొరకు నేటిరాత్రి సంభాషణలు జరుగుచున్నవి.

భాషారాష్ట్ర విభజన ఆవశ్యకత

బళ్లారిజిల్లా రాయలసీమ మహాజన సభలో ప్రముఖుల ప్రసంగాలు

ఆలూరు, డిసెంబర్ 9: బళ్ళారిజిల్లా రాయలసీమ మహాజనసభ శ్రీ వి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను నిన్న నిచ్చట జరిగెను. సుమారు 300 మంది ప్రతినిధులు హాజరైరి. ఆహ్వాన సంఘాధ్యక్షుడు హెచ్. రామలింగారెడ్డిగారు ప్రతినిధులకు స్వాగత మిచ్చుచు, భాషారాష్ట్ర నిర్మాణపు ఆవశ్యకతను నొక్కి చెప్పి, భాషారాష్ట్ర విచారణ సంఘమువారికి రాయలసీమ శాసనసభ్యులు ఇందుకు ప్రతికూలముగ సమర్పించిన నివేదిక ప్రజల అభిమతమును ప్రకటించుట లేదనిరి. కంట్రోళ్ళు, రేషనింగు, ధాన్యసేకరణ అమలు చేయరాదనిరి. ఆలూరు పిర్కాలో ఏర్పాటుమునుంచి జరుగుచున్న పిర్కా అభివృద్ధి కార్యక్రమమును విమర్శించి, అది సక్రమముగ, ప్రజల కుపయోగముగ జరుగునట్లు ప్రజ, ప్రభుత్వము శ్రద్ధ వహించవలెననిరి.

రాయసం శేషగిరిరావుగారు సభను ప్రారంభించుచు, దేశీయ పునరుద్ధరణకు భాషా ప్రయుక్తరాష్ట్రములే మూలకందమని తెలిపి, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతి అగుటచే ఈ సమస్య త్వరలోనే పరిష్కారము కాగలదను ఆశ వెలిపుచ్చిరి.

తిమ్మారెడ్డిగారు అధ్యక్షోపన్యాసములో దైతుకాంగ్రెస్ సంఘముల ఆవశ్యకత, కమ్యూనిస్టు, సోషలిస్టు ప్రచారమును ఆరికట్టవలసిన అవుసరము వివరించిరి. కంట్రోళ్ళు రేషనింగు, ధాన్యసేకరణ పనికిరావనిరి. కాంగ్రెస్ ప్రభుత్వమును విమర్శింపరాదనిరి.

పప్పూరి రామాచార్లుగారు ఉపన్యసించుచు, ప్రజల యోగక్షేమముల దృష్ట్యాపరిపాలన ప్రాంతీయభాషలో జరుగుట ఆవశ్యకము కనుక భాషారాష్ట్ర విభజన జరిగితీరవలెననిరి. ఎం. కె. వి. రెడ్డిగారు రాయలసీమవారు ఆర్థికాభివృద్ధికి చేయవలసిన కృషినిగురించి మాట్లాడిరి.

పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతి అయినందుకు సంతసిస్తూ, వారిని అభినందిస్తూ ఒక తీర్మానము, రాయలసీమ అభివృద్ధిసంఘము నొకదానిని నెలకొల్పవలెనని, ఆదిశానిలో పారిశ్రామిక పాఠశాల పెట్టవలెనని కేంద్రప్రభుత్వమును కోరుచు ఒక తీర్మానము, ఆలూరుపిర్కాలో ముంగారు పంట సరిగా పండినందున రిస్తు రెమిషన్ ఇవ్వవలెనని, రేషనింగు విధానమును నిరసించుచును, తెనుగుతాలూకాలలో తెనుగు ఉద్యోగులనే నియమించవలెనని, హోసపేట, సిరగుప్పతాలూకాలలోని కన్నడ హైస్కూళ్ళను తెనుగు స్కూళ్ళుగా మార్చవలెనని, బిల్లుగుడ్డెలపై ధరలుమాత్రం ముద్రించిరావాణా, పంపకం, అమ్మకములమీద కంట్రోళ్ళు తీసివేయవలెనని, రాష్ట్రప్రభుత్వమును కోరుచున్నాని, తీర్మానములు చేసిరి. టి. జి. తిమ్మయ్యగారి వందనములతో సభ ముగిసెను.

ఈ సందర్భమున బళ్ళారిజిల్లా ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభకూడ వె. గాదిలింగనగౌడుగారి అధ్యక్షతనుజరిగెను. పి. విరూపాక్షరెడ్డిగారు ప్రారంభోపన్యాసము చేసిరి. గుడుమూరు తిమ్మప్ప, హెచ్. రామరెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డిగార్లు ఉపన్యసించిరి.

దొంగవర్తకులను పట్టుకొనవలెను

డా॥ పట్టాభి సీతారామయ్యగారి ఉద్బోధ

కలకత్తా, డిసెంబర్ 9: "దొంగవర్తకులనుపట్టుకొని ప్రభుత్వమునకుతోడ్పడుట ప్రతి కాంగ్రెసువాదికీ ప్రధాన కర్తవ్యమైయున్నది" అని కాంగ్రెస్ నూతనాధ్యక్షులు, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు సుప్రసిద్ధ కార్మికనాయకుడు స్వామి విశ్వనాథ్‌గారు. వ్రాసిన ఉత్తరమునకు ప్రత్యుత్తరము వ్రాయుచూ తెలిపిరి.

"కాని, ఇది అంత తేలికపనిగాదు. దీనికి చాల నైతికబలము కావలసియున్నది. సాధారణముగా అట్టివారి చేతులలో ధనము మంచినీళ్ళవలెగా ప్రవహించుచుండును. ధనాశలు చూపినపుడు, నిరాకరించి నిలువబడగల తాహతు మనకు కావలసియున్నది. కాని ఇట్టి కార్యక్రమమునకు తమవంటి పెద్దల సహకారము, ఆశీస్సులువున్నవిగనుక, నిరుత్సాహపడవలసినపనిలేదు"

స్వామి విశ్వనాథ్‌గారు పట్టాభిగారికి వ్రాసిన ఉత్తరములో, వివిధ జీవితరంగములలోజరుగుచున్న దొంగవర్తకపు ఉదాహరణలు కొన్నియెత్తిచూపి, 'ఇంకను విగతనేమి చెప్పెదరు?' అని ప్రశ్నించిరి.

సింహళ శాసనసభలో భారతీయ పౌరసత్వపు శాసనం

ప్రధాని సేనానాయకి ఉపోద్ఘాతం

కొలంబో, డిసెంబర్ 9: సింహళ శాసనసభయందు, భారతీయ పౌరసత్వపు శాసనమునకు ద్వితీయ ప్రతిపాదన చేయుచూ, ప్రధాని సేనానాయకీ, ఇట్లు ఉపోద్ఘాతము చెప్పినాడు.

'భారత సింహళము లకు యెన్నో సాంస్కృతికబాంధవ్యములు కలవు. ఈ రెండు దేశములకు నూ మధ్య స్నేహ సౌహార్దము లేర్పడుట యెంతో అవసరమైయున్నది. ఈ దృష్టితోనే ఈ విషయమున ఒక రాజీ కుదురునేమోయని 1941 మొదలుకొనియూ యెంతో ప్రయత్నించియున్నాము. సింహళము అతిచిన్న దేశమే కావచ్చును. కాని తన మంచిచెడుగులను తాను శాసించుకొను అధికారము దానికున్నది. భారతదేశము చాల పెద్దదేశము; క్రమేపీ తన ప్రజాబాహుళ్యమును ప్రపంచమునందలి వివిధ భాగములకును పాకించు అవకాశమున్నది. అయినను అట్టి దొడ్డ దేశమునకు ఇట్టి దృక్పథముండుట మంచిదికాదు. భారతదేశము ఎన్నియో ఘనకార్యము లొనరింపగలదనీ, ప్రపంచమునందలి అగ్రగాణ్యములలో నొకటియనీ ఆశించుచున్నాము. ఇట్టిదేశము హక్కులేని దేశములలో తనప్రజలకు హక్కులను సంపాదించుటకు పూనుకొనుట ఉదారమైనపని గాదు.

సింహళమును తమ స్వదేశముగా తలపోయగలవారందరికీ సక్రమమైన హక్కులు కలుగజేయబడినవి. బాధ్యతే లేకుండా హక్కులుమాత్రము కావలెననువారిపట్ల మాత్రము మేమేమియూ చేయజాలము. ఈ దేశమునందలి వ్యాయసాయకోద్ధరణ కంతకూ భారతీయులే కారణమని మరియొక అపవాదమున్నది. భారతదేశమునందు పాట్టకూటికి గతిలేని స్థితిలో అల్లాడుచూ, తమ జీవనోపాధులకొరకు ఈదేశమునకు వచ్చిరి. వారి రాకతో ఇచ్చటనున్న కార్మికుల పరిస్థితి మరింత దుర్భరమైనది. వీరందరు సింహళము నధ్యర్థించు మహాదాశయముతో ఇచ్చటికి వచ్చిరనుట హాస్యాస్పదమైయున్నది.

'భారతదేశము, తన విదేశీపౌరులకొసంగుచున్న హక్కులకంటే ఎన్నో హక్కులను కలుగజేసియున్నాము. ఈశాసనమును భారతదేశము సానుభూతితో చూడగలదని ఆశించుచున్నాను'

ఈబిల్లుపై చర్చ రేపు ప్రారంభము కాగలదు.

బ్రిటిష్ వాణిజ్యశాఖా కార్యదర్శి జాన్‌బెల్చర్

రాజీనామా నిచ్చెదనని న్యాయస్థానంలో ప్రకటన

లండను, డిసెంబరు 9: బ్రిటిష్ ప్రభుత్వ వర్గములలో లంచగొండితనము మున్నగు అనీతి పనులు జరుగుచున్నవను ఆరోపణలను విచారించుటకు ఏర్పడిన న్యాయస్థానములో నేడు విచారణ ప్రారంభమైనప్పుడు వాణిజ్యశాఖా కార్యదర్శి జాన్ బెల్చర్ సాక్ష్యము నిచ్చెను. అతని సాక్ష్యము పూర్తియైన పిదప తన పదవి కాతడు రాజీనామా నిచ్చునని అతని తరఫున న్యాయవాది జకన్ వాట్సన్ ప్రకటించెను.

గవర్నరుకారు దొంగతనం

విశాఖపట్నం, డిసెంబరు 10: కర్నూరు జయపురం, మల్కనగిరి ప్రాంతాలు చూచుటకు పోవునప్పుడుపయోగించుటకై వారి మోటారు రెండు ముందుగ రైలుపై వాల్తేరునకు పంపిరి. స్టేషనులో వాటిని దించుసరికి, హంబరుకారు బాగున్నది కాని, పక్కార్డు కారులోని ముఖ్యభాగాలు ఎవరో దారిలో దొంగిలించినందున, నడువలేదు. డ్రైవరుల సామానులు కూడ దొంగిలించబడినవి. పోలీసు వారు సర్వాప్తి చేయుచున్నారు. (స్వ. వి.)

టెస్టు క్రికెట్

బొంబాయి, డిసెంబరు 10: నేడు టెస్టు క్రికెటుపోటీయందు మధ్యాహ్నం 2.20 గం. వెస్టు ఇండీసుజట్టువారు 4 గురకు 365 పరుపు లొనర్చిరి. వీక్స్, క్రిస్టియానీగార్లు ఆడుచున్నారు. ఫలహారముల సమయానికి (12-45) గం. 337 పరుపులొనర్చిరి.

రాజ్యాంగంపై చర్చలు

అసాధారణ పరిస్థితుల్లో అధ్యక్షునికి సర్వసేనాని అధికారం

న్యూఢిల్లీ, డిసెంబరు. 10: భారత రాజ్యాంగపు ముసాయిదాపై నేడు చర్చలు ప్రారంభమైనప్పుడు ప్రా॥ కె. టి. షా ఒక సవరణను ప్రతిపాదించెను.

లక్ష్య నిర్వచన అధ్యాయములో, ఒక క్రొత్త సూత్రమును ప్రవేశ పెట్టవలెనని సూచించుచు శాసన సభకు, ప్రభుత్వమునకు, న్యాయ నిర్వహణశాఖకు ఏ మాత్రము పరస్పర ఆధార సంబంధము ఉండరాదని ప్రా॥ షా ఉద్ఘాటించెను.

ఈ విధముగా ఈ మూడు ప్రధాన అధికార శాఖలను వేరు చేయుట వలన వ్యక్తి స్వాతంత్ర్యము రక్షింపబడునని, న్యాయ నిర్వహణ శాఖ శాసన సభపై ఆధారపడియున్నా, శాసనసభ ప్రభుత్వముపై ఆధారపడియున్నా, మరే విధంగా ఒకదానికి మరొక దానికి ఆధార సంబంధమున్నా న్యాయ శాస్త్రము తల్లకిందులై దేశమునకు హాని కలుగ వచ్చునని ప్రా॥ షా వాదించెను.

సవరణ సూత్రమునకు వ్యతిరేకించుచు, ఇండియాలో పార్లమెంటరీ విధానమును సరింపబడవలెనని పరిషత్తు ఇదివరకే నిశ్చయించినది గనుక ఇప్పుడు ఈ సవరణ కవసరము లేదని హనుమంతయ్య అన్నాడు.

బ్రిటన్‌తో ఉన్న చిరకాల సంబంధం వల్లనేమన రాజ్యాంగ పరిషత్తు పార్లమెంటరీ ప్రభుత్వ విధానము నవలంబించినదనీ, లేనిచో తప్పక ఫెడరల్ (అధ్యక్ష) విధానమునే అనుసరించెడివారమనీ ప్రా॥ శిబన్‌లాల్ శక్సేనా అన్నాడు. సుప్రీంకోర్టుపై ప్రభుత్వమున కేమీ అధికార ముండరాదని కూడా అతడన్నాడు.

పార్లమెంటరీ విధానములో న్యాయ నిర్వహణ శాఖ స్వతంత్రించి పనిచేయలేదనీ, భారతీయులు ఈ విధానము ననుసరించగల క్రమశిక్షణ నింకా పొందలేదనీ సయ్యద్ కరీముద్దీన్ ప్రా॥ షాను సమర్థించెను.

సవరణకు ప్రతిఘటించుచు కె. సంతానం ఇలా అన్నాడు: "పరిషత్తు ఇదివరకే ఈ విషయమై ఒక నిశ్చయమునకు వచ్చినది. కనుక ఇప్పుడు సవరణ ప్రతిపాదించనవసరము లేదు. ఇండియాలోని సుప్రీంకోర్టు అమెరికాలోని సుప్రీంకోర్టుఅంత స్వాతంత్ర్యమునూ కలిగియుండగలదు. మనకిప్పుడు కావలసినది కేవలము సుస్థిరత్వమే కాక ఆర్థికాభివృద్ధికూడను. అధ్యక్షవిధానములో శాసనసభకు, ప్రభుత్వమునకు తగాదావచ్చినచో అది కొన్ని వేళ్ళ వరకూ అట్లే యుండును. అట్టి ప్రతిబంధనము మన ఆర్థికాభివృద్ధికి చాలభంగకరము."

డా॥ అంబేద్కర్ కూడా షాగారి సవరణను ప్రతిఘటించెను. ప్రభుత్వమునుండి న్యాయనిర్వహణ శాఖను వేరుపరచవలెనని రాష్ట్రములు కాదేశించుచు ఇదివరకే రాజ్యాంగములో ఒక సూత్ర మున్నదనీ, ఇక శాసనసభకు ప్రభుత్వమును వేరుపరచు విషయమై అమెరికాలోనే సందేహములు ప్రబలుచున్నవనీ ఆయన అన్నాడు.

"ఎందువల్ననగా, మంత్రివర్గ సభ్యులు శాసనసభలలో ఓటింగు కొఱకు కాకపోయినను, ప్రశ్నలకు సమాధానమొసగుటకు, శాసనసభ చేయు పనులపై తమ అభిప్రాయముల నిచ్చుటకు హాజరుకావచ్చునని ఆచారసిద్ధమైనది. శాసనసభపని చాల చిక్కులతో కూడియున్నదిగనుక మంత్రివర్గము నుండి ప్రత్యక్షసలహాలనుపొందుట అవసరము. న్యాయనిర్వహణ స్వాతంత్ర్యమునకూ ఇండియాలో పార్లమెంటరీ విధానమున్నదా, అధ్యక్షవిధానమున్నదా యను ప్రశ్నకూ సంబంధములేదు. మంత్రివర్గమునకు న్యాయశాఖపై అధికారముండరాదని ఇదివరకే అంగీకరింపబడినది.

ప్రా॥ షా ప్రతిపాదించిన పై సవరణను పరిషత్తు తిరస్కరించెను.

ఇండియాకు సర్వసేనాధిపతి అధ్యక్షుడే

తరువాత రాజ్యాంగంలోని అతి చిన్న సూత్రంపై చర్చజరిగి ఆమోదింపబడినది. "ఇండియాకొక అధ్యక్షుడుండవలెను." అని ఈ సూత్రములోని ప్రతిపాదన.

రాజ్య నిర్వహణాధికారము అధ్యక్షునికే యుండునని, ఆ అధికారము నతడు రా

బియ్యంకోటా చాలదు

ప్రభుత్వ కార్యదర్శి అభిప్రాయం

మదరాసు, డిశంబరు 9: ఇండియా ప్రభుత్వంవారు చన్నరాష్ట్రమునకు జనవరిమాసంలో 18000 ట. ఆహారధాన్యాలకోటా నిర్ణయించిరికాని, అది ఏమూచాలదని ప్రభుత్వకార్యదర్శి కుట్టాలింగం పిళ్లెగారు తెలిపిరి. ఆ మాటేనా పత్రికలలో పడినవార్తెగాని తమకింకా అధికార రీత్యా తెలియరాలేదనిరి.

నవంబరు 27 తేదీనరికి రాష్ట్రంలో 213853 టన్నుల సరకుగలదు. అందు 187331 ట. బియ్యం, తక్కినవి గోధుమలు వగయిరా. వారానికి 30,000 ట. ఖర్చగుచున్నది. కనుక డిశంబరు ఆఖరునరికి వారాలలో 150,000 ట. ఖర్చయి 64,352 ట. మాత్రం జనవరినరికి మిగులును. డిశంబరులో 30,000 ట. యీ రాష్ట్రంలో సేకరింపదలచితిమి. కనుక రెండుకలిపితే జనవరి 1 తే. ఒక లక్ష టన్నులుండవచ్చును. శేషమింక అన్ని జిల్లాలకు క్రమేణ వ్యాపింపజేస్తున్నాము కావున ఆ సరకంతా 2½ వారాలలో అయిపోవును. కాని జనవరినరికి పెద్ద పంటలన్ని కోతలసుమగావున సర్కారులలోను, ఆరవజిల్లాలలోనూడ ధాన్యసేకరణ బాగా జరుగవచ్చును.

అదనపుజిల్లాలలో కాక యితరజిల్లాలలో ఫిబ్రవరి ఆఖరునరికిన్ని, మార్చిలో అదనపుజిల్లాలలోకూడను శేషమింకవూర్తిగ అమలు ఒరుపదలిచితిమని కార్యదర్శిగారు చెప్పిరి.

ప్రధాని అస్వస్థత

మదరాసుప్రభుత్వ ప్రకటన 9 వ తేదీన యిట్లు వెలువడెను:-గత పదిదినములనుండి ప్రధానమంత్రికి జబ్బుగానుండి వైద్యులు పూర్తిగ విశ్రాంతి గైకొనమని సలహా చేయుచున్నను, అర్జంటుపనులను అవసరమయినవారిని చూస్తూనేయున్నారు. అందుచే తిరిగి జబ్బుచేసిందికనుక మరో పదిరోజులవరకు ఎవ్వరికి దర్శన మివ్వజాలరు. ఇతరమంత్రులు, పరిపాలనాశాఖల వారు చేయగల పనులగూర్చి ప్రధానికి లేఖలు వ్రాయవద్దని కోరుచున్నారు.

కార్పొరేషను

మదరాసు కార్పొరేషనువారుషినాయి నగరంలో మురికినీటి కాల్వలకు రూ 2 లక్షలు, బిడ్వగాండ్రి వసతి గృహమునకు 1½ లక్షలు, క్రొత్తటవును హాలునింగునకు రూ 4½ లక్షలు ఋణముగ మదరాసు ప్రభుత్వంవారు యీ సంవత్సరం యివ్వవలే మనిరి.

నాన్‌కింగ్ సమీపంలో రైలువంతెన విధ్వంసం

(1-వ పేజీ తరువాయి)

మును తీసుకొని పీపింగుకు 20 మైళ్లు ఉత్తరముగ షున్సీద్వారా తమ బలములను కేంద్రీకరించుకొనుటకు చూచుచున్నారు. షున్సీ పట్టణమును ప్రభుత్వసేనలు ఇదివరకే వదలివేసినవి.

సూచౌను ఖాళీచేసి నాంకింగ్ కువచ్చు దారిలో కమ్యూనిస్టు చక్రబంధంలో చిక్కువడిన ప్రభుత్వ సైన్యదళాల స్థితి విషమించుచున్నది. సూచౌ నగరానికి పశ్చిమంగా విడివడిన సైన్యం కమ్యూనిస్టు శ్రేణులను భేదించుటకు యత్నించి విఫలులైనారు. వారిగతి యేమైనదో ప్రభుత్వ వర్గాలు తెలుపజాలక మౌనంవహించినవి. రెండుదళాలు చాల నష్టంపొందినట్లు తెలియుచున్నది.

ప్రభుత్వవర్గంనుంచి వేరుపడి, పెపింగ్ టింట్సిన్ టంగ్‌టా నగరాలవద్ద పోరాడుచున్న జనరల్ ఫూ సైన్యాలపై రెండు దిశలనుంచి కమ్యూనిస్టులు పోరాడుచున్నారు. పోరాటం పెపింగ్‌కు 30 మైళ్లలో ఒకదిక్కున జరుగుచున్నది. పెపింగ్‌పు తూర్పుదిశను రక్షణలేని చదునుప్రదేశం ఉన్నది. ఈదిశనుంచి కమ్యూనిస్టులుదాడి చేసినచో పెపింగ్ నగరానికి క్షేమంకాదు.

నాంకింగ్ నగరానికి ఉత్తరాన పోరాడుచున్న ప్రభుత్వసైన్యాలకు అవసరవస్తువులు సరఫరా చేయు రైల్వేమార్గమును దాటి, ప్రభుత్వసేనల శ్రేణులను కమ్యూనిస్టులు భేదించినట్లు నేడు ప్రభుత్వవర్గాలు అంగీకరించినారు. పూచౌ అను పట్టణానికి ఉత్తరంగా 30 మైళ్ల దూరంలో ఇట్లు శ్రేణులు దాటినారు. పాడైన రైల్వేమార్గమును తిరిగి ప్రభుత్వపు ఇంజనీర్లు మరమ్మతు చేయుచున్నారు. ముఖ్యరంగాలలో రెండు వారంలోనో రెండువారాలలోనో అలిపోవచ్చునని చెప్పుచున్నారు.

చాంగ్‌కైషేక్ కుమారుడు చాంగ్ పేహూ పెంగ్ పూ రణరంగంలో ప్రవేశించి వాడని సెంట్రల్ న్యూస్ ఏజన్సీ వార్త నిచ్చినది.

కమ్యూనిస్టులతో శాంతి రాయబారాలు జరుపుటకు పాంపై పరిశ్రమ యజమానులు కొన్ని ప్రతిపాదనలు చేసినారనీ, మాజీ ప్రధాని చాంయన్ నేడు పాంపైనుంచి వచ్చినాడనీ, వాని నిచాంగ్‌కైషేక్ సమక్షంలో చర్చించగలడనీ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుచున్నాడు.

ప్రాథమిక హక్కుల సంరక్షణ

(1 వ పేజీ తరువాయి)

న్న భాగాన్ని తొలగించి, అవసరమైన ఆజ్ఞల నన్నిటినీ, అన్నమాటను చేర్చవలెనని హెచ్. వి. కామత్‌గారు ప్రతిపాదించిరి. "రాజ్యాంగంలో ఇతరత్రా చేయబడిన ఏర్పాట్లకు మినహా, ఈ హక్కులు భంగపడకూడదు" అని మినహాయింపుకు ఇచ్చిన అవకాశాన్ని రద్దుచేయవలెనని తాజ్‌మల్ హుసేన్‌గారు ప్రతిపాదించిరి. ఆ ఇతరత్రా చేయబడిన ఏర్పాట్లలో భారత ప్రభుత్వాధ్యక్షునికి కొన్ని పరిస్థితులలో ప్రాథమిక హక్కులను తాత్కాలిక కంగానద్దు చేసే అధికారం ఇవ్వబడినదనీ, అటువంటి అధికారం అధ్యక్షునికికూడా ఉండకూడదనీ ఆయన వాదించెను.

కాతికరీముద్దీన్‌గారొక సవరణలో దేశంలో తిరుగుబాటు లేక విదేశీయుల దండయాత్ర ఏర్పడి నప్పుడునూ, ముసాయిదా 11వ భాగములో చెప్పినట్లుగా ప్రమాద పరిస్థితి ఏర్పడి నప్పుడునూ తప్ప ఇతర సమయములలో ప్రాథమిక హక్కులను తాత్కాలికముగా కూడనద్దు చేయరాదు." అని ప్రతిపాదించిరి.

చర్చ

శ్రీమతి సుమ్మిత్రాదేవి దుర్గాబాయిగారు చర్చను ప్రారంభిస్తూ ముసాయిదా ప్రతిపాదనను ప్రశంసించిరి. అయితే సుప్రీంకోర్టు ఇచ్చే ఆజ్ఞలు మొదలైన వాటివలన హైకోర్టులకు అటువంటి ఆజ్ఞలను ఇవ్వటానికి ప్రతిబంధకం ఏర్పడకుండా చూడటం అవసరం అని ఆమె అన్నది.

అల్పసంఖ్యాకులకు రాజకీయ హామీల నవసరం

అనంతం ఫారన్ డిసౌజామాట్లాడుతూ ఈ అంశము పెంతో ప్రశంసించిరి.

"ఈ అంశమువలన వ్యక్తులకు చెరపరాని హక్కులు కొన్నిఉండగలవని హామీ ఏర్పడగలదు. భవిష్యత్ప్రభుత్వములు, శాసనసభలు ఆ హక్కులజోలికి పోకుండా సుప్రీంకోర్టు కాపాడగలదు. అల్పసంఖ్యాకుల హక్కులు, ప్రాథమిక హక్కులు అనేవి రెండూ పరస్పరం కలిసిఉంటవి. అల్పసంఖ్యాకవర్గం కోరేదేమిటంటే తమమత, సాంప్రదాయిక, వ్యక్తిగత హక్కులకు రక్షణకావలెననే. ఆ రక్షణలన్నీ ప్రాథమిక హక్కులలో లభిస్తున్నవి. ప్రస్తుత అంశంలో చెప్పబడినట్లు రాజ్యాంగ ప్రణాళికలో ఇవ్వబడిన ప్రాథమిక హక్కులన్నీ రక్షించబడితే, క్రైస్తవులకు వేరే రాజకీయరక్షణలు అనవసరమనే నేను భావిస్తున్నాను. ఇంతకొప్ప బాధ్యతనూ, అధికారాలనూ సుప్రీంకోర్టుకు ఇస్తున్నాముకనుక సుప్రీంకోర్టు న్యాయాధిపవర్గం అత్యంత నిజాయితీపరులతో కూడుకొని ఉంటేట్లు చూడవలెను." అని ఆయన అనెను.

అనంతశేయనంగారు మాట్లాడుతూ ప్రజాస్వామికాలలో ప్రజల హక్కులను కాపాడేది సుప్రీంకోర్టేనని, ప్రభుత్వం అక్రమంగా ప్రజలహక్కులు అపహరించకుండా సుప్రీంకోర్టు చూడగలదనీ అన్నారు.

ఈచేతఇచ్చినది ఆచేత....

పోకర్ సాహెబ్‌గారు మాట్లాడుతూ ఈ అంశం చాల అవసరమైనదని ప్రశంసించి, ఈ అంశం వలన కలిగే మేలు ముసాయిదాలో చర్చకురానున్న ఇతర అంశాలలో అపహరణ కాకుండా చూసుకోవలెనని హెచ్చరించిరి.

"ఈ మధ్య శాంతి భద్రతల పేరుతో పౌర స్వాతంత్ర్యాలను అపహరించటం కొన్నిరాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాటి అయిపోయినది. మద్రాసు రాష్ట్రంలో ఏ కారణాలూ చెప్పకుండానే ప్రభుత్వం అనేకమందిని జైళ్లలో నిర్బంధించి ఉన్నది. ఆ విధంగా నిర్బంధాలలో ఉన్నవారిని గురించి 'హైకోర్టు 'హెబియస్ కార్పస్' ఉత్తరువుల నిచ్చుటకు వీలు లేకుండా చేస్తూ ఆర్డినెన్సులను జారీ చేయుటకై రెండుసార్లు శాసనసభ సమావేశం వాయిదా వేయబడినది. ప్రభుత్వాలు అధికారాలను దుర్వినియోగం చేయకుండా ఈ అంశం నిరోధిస్తుంది. సుప్రీంకోర్టు ప్రభుత్వాభిప్రాయాలను అనుసరించి నడిచే ఏర్పాట్లు జరగకుండా చూడవలెను" అని ఆయన హెచ్చరించెను.

హక్కుల వెబడే బాధ్యతలు

ప్రొ॥ షిబ్బన్‌లాల్ శాక్సెనాగారు అంశాన్ని ప్రశంసించిరి. అల్పసంఖ్యాక వర్గాలు ఎంతో ఉదారంగా చూడబడుతున్నారనీ ఇంకా వారు తమకు తగిన హక్కులు లేవనటం అన్యాయమనీ ఆయన విమర్శించెను.

పోకర్ సాహెబ్‌గారి మర్యలకు సమాధానమిస్తూ ప్రొ॥ రంగాగారి క్రింది విధంగా ప్రసంగించిరి: "ఈ అంశంవలన ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించే వాటిలో సుప్రీం కోర్టు అగ్రస్థానం వహిస్తున్నది. నిజానికి ప్రజలహక్కులను నిలిపే ముఖ్యసాధనం వారి సత్ప్రవర్తనే కాని సుప్రీం కోర్టుకాదు. న్యాయస్థులకు, వర్గాలకు ఏవిధంగా నయితే ప్రత్యేక హక్కులున్నవో మొత్తం జాతి అంతటికీ వ్యక్తుల మీద వర్గాలమీద కొన్ని హక్కులు ఉన్నవి. వాటివలన వ్యక్తులకు, వర్గాలకు సమాజంలో కొన్ని బాధ్యతలు ఏర్పడుతున్నవి. కొందరు వ్యక్తులు దౌర్జన్యంవలన ప్రభుత్వాన్ని కూలద్రోయ ప్రయత్నిస్తే, అది అల్పసంఖ్యాకులు అధికసంఖ్యాకుల ప్రాథమిక హక్కులను కూలద్రోసినట్లవుతుంది. కనుక అటువంటిచర్యలుచేసేవారికి, సమాజంపట్ల తమ బాధ్యతను విస్మరించారు కనుక హక్కులుకూడా ఉండకూడదు. పోకర్ సాహెబ్‌గారు మద్రాసు రాష్ట్రాన్నిగురించి చెప్పినవిషయం ఇటువంటి దౌర్జన్యవాదులను గురించే.

ప్రాథమిక హక్కులన్నీ ప్రజాస్వామిక సిద్ధాంతాలకు లోబడే ఉండవలెను. ప్రజాస్వామికానికి ప్రమాదం వచ్చినప్పుడు, అధ్యక్షునకు ప్రాథమికహక్కులను తొలగించు అధికారము ఉండవలెను."

గోపాలీకుమార్ చౌధురీగారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను తొలగించే అధికారాన్ని అధ్యక్షునికి ఇస్తున్న 4-వ క్లాజును పూర్తిగా తొలగించివేయుటమో, లేక దానివలన ప్రమాదం కలుగకుండా సవరించటమో చేయవలెననిఅన్నారు.

అంబేద్కర్ జవాబు

అనంతరం చర్చకు సమాధానమిస్తూ డా॥ అంబేద్కర్ ఈ కిందివిధంగా ప్రసంగించెను:

"ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా తొలగించు పరిస్థితులనుగురించి కరీముద్దీన్‌గారి సవరణలో పేర్కొనబడిన అంశములు మరొక అంశములో పేర్కొనబడినవి. కనుక సవరణఅనవసరం. తాజ్‌మల్ హుసేన్‌గారు ప్రాథమికహక్కులు పోతే అన్నిహక్కులూ పోతవని అనుకున్నారు. కాని అది నిజం కాదు. అధ్యక్షుని అధికారాలను తొలగించవలెనన్న సవరణను నేను ఆమోదించను. రాజ్యాంగయంత్రం వ్యక్తులకు ప్రాథమిక హక్కుల నిస్తుంది. కాని తన ఉనికికే ప్రమాదం వచ్చినప్పుడు వాటిని తొలగించే హక్కు రాజ్యాంగ యంత్రానికి ఉండవలెను.

అనంతరం ఈఅంశము, మొదట పేర్కొనబడినట్లుగా రెండు, ఆమోదింపబడినవి. సమావేశం రేపటికి వాయిదా పడినది.

వ్యక్తిగత కర్తవ్యాలు, హక్కులు

ఐక్యరాజ్య సమితిలో గాంధీజీ సూక్తుల నిర్దేశం

పారిస్, డిసెంబరు 9: ప్రతివ్యక్తికి సమాజము కోసమై నిర్వర్తించవలసిన కర్తవ్యములున్నవనీ, వీని నిర్వహణలోనే స్వేచ్ఛంద, సంపూర్ణ వ్యక్తిత్వికాసంలభించగలదనీ నిర్వచించు ఐక్యరాజ్యసమితి పత్రములోని 30 వ సూత్రమును భారతదేశం ఆమోదించినదని శ్రీమతి లక్ష్మీ మీనన్‌గారు నేడు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రకటించిరి. ఈ సందర్భమున శ్రీమతి మీనన్ గాంధీజీ సూక్తులను సభ్యులకు నిర్దేశించి భారత రాజ్యాంగములో ఈ సూత్రములు నిబద్ధము చేయబడినవని తెలిపిరి.

"కర్తవ్య నిర్వహణ ద్వారానే అన్ని హక్కులకూ ఆర్హత సిద్ధించగలదు. అప్పుడే హక్కులు రక్షించబడగలవు. ప్రపంచ పౌరసత్వ కర్తవ్యమును నిర్వర్తించినప్పుడే జీవించుటకుకూడా హక్కు మనకు లభించును" అని గాంధిమహాత్ముడు చెప్పిన సూత్రమును శ్రీమతి మీనన్ ఐక్యరాజ్య సమితి సభ్యులకు జ్ఞప్తికి తెచ్చిరి.

భారత ప్రతినిధివర్గం ఈ దృక్పథాన్ని ఆమోదించుచున్నదనిరి. మానవస్వత్వముల ప్రకటనయే మానవ కర్తవ్య బోధన కూడా అని చెప్పిరి. మానవస్వత్వ ప్రకటనలోని సూత్రములన్నీ నూతన భారత రాజ్యాంగములో నిబద్ధము చేయబడినవి. ఈ సూత్రములే అంతర్జాతీయ సామరస్యమునకు పునాదియని మీనన్ గారు చెప్పిరి.

స్త్రీ పురుషులకు భేదంలేకుండా, జాతి మత వివక్షతలేకుండా సర్వమానవులు సమానులేనని భారత రాజ్యాంగంలో చెప్పబడింది. జాతివివక్షత మానవ స్వత్వాలకు భంగకరమనీ, వ్యక్తి ప్రాభవానికి లోపమనీ తలచినచో అది ఏదేశములోగాని నేరమేయగును. అది ఐక్యరాజ్యసమితి ఆశయ పత్రమునకు విరుద్ధము. పారతంత్ర్యమునుండి ముక్తిపొందిన భారతదేశం దీనస్థితిలోనున్న దేశాలకు సహాయపడవలెనని కోరుటలో నేరమేమీలేదు. మానవస్వత్వాలను ప్రకటించినంతమాత్రాన ఒనగూడునదిలేదు. వానిని ఆచరణలో పెట్టవలెను. భారతప్రభుత్వం దీని నాచరణలో పెట్టుటకే కృషిచేయుచున్నది.

జెక్ అధ్యక్షుని చంపయత్నించినవారికి ఉరిశిక్ష

ప్రాగ్, డిసెంబరు 9: జెకోస్లావాకియా అధ్యక్షుడు క్లిమెంట్ గొట్వాల్డును చంపయత్నించిన నేరమునకు 8 మంది సైనికులకు నేడు ఉరిశిక్షపడినది.

బెర్లిన్‌ను వశపర్చుకొనరష్యా వేసే ఎత్తులు ఫలప్రదం కాకుండా చేయాలి

పశ్చిమ రాజ్యాల కర్తవ్యాన్ని గురించి బెవిన్ హెచ్చరిక

లండన్, డిసెంబర్ 9: ఏమైనూపరే, పశ్చిమరాజ్యములు బెర్లిన్‌లో తమ ఉనికిని కాపాడుకోవలెనని, బెర్లిన్‌ను వశపరచుకొనుటకు రష్యా చేయుచున్న ఎత్తులు ఫలప్రదంకాకుండా చేయవలెనని బ్రిటిషువిదేశాంగశాఖాకార్యదర్శి ఎర్నెస్ట్ బెవిన్ నేడు కామన్సుసభలో, విదేశాంగ రాజనీతిపై చర్చను ప్రారంభించుచూ, హెచ్చరిక చేసెను. బెర్లిన్‌సమస్య పరిష్కారమగుటకు యింకనూ కొంతకాలము పడితే పట్టవచ్చుగాని, ఏ పరిష్కారమైననూ, బలప్రయోగముతోగాక, ఉభయపక్షముల అంగీకారముపైనే కుదరవలెనని బెవిన్ అనెను. ఉభయపక్షములు యీ సూత్రమునకు ఒప్పుకొనువెనల, అగ్రరాజ్యచతుష్టయం మధ్య ఒడంబడిక సాధ్యమని ఆశించవచ్చు; బెర్లిన్‌సమస్య మామూలుగా ప్రజలనుకొను దానికంటె ఎక్కువ ప్రాముఖ్యమయిన సమస్యయే. అగ్రరాజ్యములు నాల్గు సంయుక్తముగా బెర్లిన్‌లో సాగించుచున్న పరిపాలనను విచ్ఛిన్నం చేయుటకు కడచిన జూన్ లగాయతు సోవియట్ రష్యా ప్రయత్నించినది. బెర్లిన్ భిన్నపరిపాలనా ప్రాంతములుగా విభాగమైనట్లయితే, నగరమునకంతకూ ఒకే ద్రవ్యచలామణిని అమలుజరుపుట, అన్ని విధములా దుస్తరము. బెర్లిన్‌సమస్యయెడ మనవైఖరియేమీ మారలేదు. బెర్లిన్ ఆక్రమణ రాజ్యముల హక్కులకు భంగకరంగాని యేర్పాటుకోసం ప్రయత్నించుచున్నాము. బెర్లిన్‌సమస్యాపరిష్కారం విషయంలో యావత్తు జర్మనీసమస్యపై సంప్రదింపులు జరుపుటకుగూడ మనం సంసిద్ధులుగా వున్నాము. బెర్లిన్ పుర పాలకసంఘ ఎన్నికలు, ఆక్రమణరాజ్యములయెడ ప్రజాభిప్రాయమును విశదపరచినవి" అని బెవిన్ అనెను.

పశ్చిమ ఐరోపా: జర్మనీ

"రుర్ పరిశ్రమలను జర్మనీనుంచి వేరుచేయవలెనని ఫ్రెంచి ప్రభుత్వం చేసిన సూచన, శాశ్వత పరిష్కారసిద్ధికి దోహదం కాజాలదని, ప్రభుత్వం భావించుచున్నది. పశ్చిమ ఐరోపా రాజ్యసమాఖ్య బలపర్తరం కావలెనంటే జర్మనీగూడ ఆ సమాఖ్యలో సమాన హోదాతో సముచిత పాత్రను నిర్వహించవలెను. ఏమైనా రుర్ పరిశ్రమలు పశ్చిమ యూరప్ భద్రతకు ముప్పుతెచ్చి పెట్టకుండా చూచుట ముఖ్యము.

రుర్ పరిశ్రమలను అంతర్జాతీయ అధిపత్యంక్రింద పెట్టినట్లైన, ఎడతెగని స్పర్ధ సంభవించుటయేగాక, ఉత్పత్తి పడిపోయి, తద్వారా, పశ్చిమ ఐరోపా పునరుద్ధరణ కృషికి జర్మనీ సహకారం దుస్తరం కాగలదు. ఇది శాంతి స్థాపనకు మార్గముకాదని మన మెరుగుదుము." అని బెవిన్ ప్రకటించెను.

పశ్చిమ ఐరోపా రాజ్య సమాఖ్య రాజకీయరంగంలో చాలా పురోభివృద్ధి సాధించెనని ఉత్తర అట్లాంటిక్ సత్కణ ఒడంబడికమూలంగా అందరికీ, ముఖ్యముగా పశ్చిమ యూరోపియన్ రాజ్యములకు మనశ్శైర్యస్థైర్యమేర్పడునని, ప్రాంసు జర్మనీ లమధ్య తరతరాలుగా సాగుచున్న సంఘర్షణ తుదముట్టించుటకు యీ ఒడంబడిక ఒక అపూర్వ అవకాశమని బెవిన్ చెప్పెను.

పశ్చిమ ఐరోపా రాజ్యముల ఆర్థికమంత్రులు, రక్షణమంత్రులు సమావేశమై తమ దేశములన్నింటికి కలిపి ఒకే బడ్జెట్, ఒకే రక్షణ వ్యూహము చర్చించుకోగలుగుటకు గూడా ఎన్నో సంవత్సరములు పట్టవని, బెవిన్ తెలిపెను.

ఐక్యరాజ్య సమితి

ఐక్యరాజ్య సమితి వ్యవహారము చాలా ఆందోళనకరముగా నున్నదని, అసలు, ప్రమాదభరితమైన సమస్యలను సమితి ఎదుర్కోగలుగునా అను శంకగూడ పొడముచున్నదని, బెవిన్ అనెను. పైనికంగా జర్మనీ తిరిగి తలయెత్తకుండా వివారించుటకై, క్రితం రేపటిలో లండన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం, మిలిటరీ భద్రతా సంఘము నెలకొల్పుటకు సన్నాహములన్నీ పూర్తియైనవని, యీ సంఘమును, తన పునాదిపైన సర్వాధికారములతో నెలకొల్పగలిగిన యెడల ఐరోపా సుస్థిరతకు ఆనాడైనపరిస్థితి యేర్పడగలదని బెవిన్ జెల్లడించెను.

కామన్వెల్త్ రాజ్యములు, పశ్చిమ ఐరోపా యూనియన్ రాజ్యములు కలిసి కట్టుగా పనిచేయుట ప్రపంచ శాంతిస్థాపనకు ఎక్కువగా దోహదం కాగలదని, అయినా, పై ఒప్పందమునకు కామన్వెల్త్ రాజ్యములను లోనుచేయకూడదని బెవిన్ అనెను.

బెవిన్ ఉపన్యాసానంతరం, ప్రతిపక్ష నాయకుడు అంథోనీ ఈడెన్ మాట్లాడుచూ, ఇటాలియన్ వలసలవిషయములో, ఐక్యరాజ్య సమితియే పరిష్కారమును సాధించలేక పోయినట్లయిన, ఆ వలసలకు, పశ్చిమ ఐరోపా యూనియన్‌లో రాజ్యములు తమ ధర్మకర్తృత్వ పాలన క్రిందకు తెచ్చుకోవలెనని, పాలస్తీనా సమస్యాపరిష్కార కృషికి తొలి నడుగా; టెల్ అవీవ్‌లో బ్రిటిష్‌ప్రభుత్వం తన రాజకీయ ప్రతినిధిని నియమించవలెనని సూచించెను. ఇజ్రాయిల్ ప్రభుత్వమును యింతవరకు గుర్తించనందుకు, బ్రిటిష్ ప్రభుత్వమును, లిబరల్‌పార్టీ నాయకుడు క్లిమెంట్ జేవిస్ విమర్శించెను.

ఆర్. యస్. యస్. సభ్యుల అరెస్టులు

(1వ పేజీ తరువాయి)

గించవలెననీ నివాదములు చేసిరి.

ఇందోరులో సత్యాగ్రహం సాయంకాలం ప్రారంభమైనది. హిందువులకు కూడా సంఘములు స్థాపించుకొను హక్కునివ్వవలెనని వారు నినాదములు చేసిరి. సాయంకాలం 6 గంటలకు మధ్య భారతప్రభుత్వ పోలీసుదళాలు సంఘసేవకుల దళాలను చుట్టుముట్టి దాదాపు 150 మందిని అరెస్టుచేసి నిర్బంధములోనుంచిరి. తరువాతి 90 మందిని అరెస్టుచేసిరి. నగరములో పోలీసు గస్తీలు ఏర్పాటుచేయబడినవి.

నేడు ఈక్రింది నగరాలలో అరెస్టయిన సత్యాగ్రహుల సంఖ్య ఇవ్వబడినది: మీరట్ 50, కాన్పూరు 150, సిన్లా 27 లూధియానా 9, జలంధర్ 6, అంబాలా 15, అమృత్‌సర్ 27, ఆకోలా 24 (14 మందిపై వారంటులు ఇవ్వబడినవి) పాటియాలా 20, నాగపూర్ 15, నాసిక్ ఇద్దరు, అహ్మదాబాద్ 50, బరోడా 18. షోలాపూర్ 60, కాశీ 8, లక్నో 10, పూనా కరపత్రాలు పంచిపెట్టిన ఒక బాలుని అరెస్టుచేసినారు.

ఇందూరు

ఇచ్చటికి సమీపమున వున్న కార్బాన్‌లో 9 మంది రాష్ట్రీయ స్వయం సేవక సంఘ ప్రచారకులు ఊరేగింపు సాగించుచుండగా అరెస్టు చేయబడిరి. ఇప్పటివరకు మొత్తం అరెస్టు సంఖ్య 13. ఉజ్జయినిలో మొత్తం 100కుపైగా స్వయంసేవకులు అరెస్టు అయినట్లు పత్రికా ప్రకటనలు తెలుపుచున్నవి.

కాశీ

రాత్రి 8 గంటల వరకు 25 మంది స్వయం సేవకులు అరెస్టయిరి. ప్రజా శాంతి రక్షణ శాసనము క్రింద వీరిని డిటెయిన్ చేసిరి.

పాట్నా

బంకిపూరు మైదానములో ఈ సాయంత్రము 33 మంది స్వయం సేవకులు అరెస్టయిరి. జిల్లా మేజస్ట్రేటు ఉత్తర్వులధిక్కరించి ప్రచారములు జరిపినందున పోలీసులు అరెస్టు చేసిరి. ఈ అరెస్టులు జరిగిన మరుక్షణములోనే మరొక 9 మంది చేరగా, వారినీ నిర్బంధము మానించిరి.

బారెల్లీ

ప్రభుత్వ ఉత్తర్వులు ధిక్కరించి ఊరేగింపులు జరప ప్రయత్నించి నందుకు 52 మంది అరెస్టయిరి. ఈ స్వయం సేవకులు మిలిటరీ ధోరణిన విన్యాసములు జరుపుచూచిరి. అరెస్టయినవారిలో ఆస్థరు బాలురు కూడ గలరు. ఈ బాలురిను తిర్వాత విడుదల చేసిరి. గత రాత్రి నగరమున పహరాచోట్ల పోలీసులు దాడులు జరపగ పోస్టర్లు కర పత్రములు కొన్ని దొరికినవి.

అలహాబాదు

9వ తేదీ ఉదయమునుండి ఇచ్చట మొత్తం దాదాపు 40 మంది స్వయం సేవక సంఘ ప్రచారకులు అరెస్టయిరి క్రిమినల్ ప్రొసీజరుకోడు 155 సెక్షను క్రింద జారీ చేసిన నిషేధాజ్ఞను ధిక్కరించి బహిరంగ సమావేశములు జరుపుటకు పిలుపు ప్రయత్నించిరి. రాష్ట్రీయ స్వయం సేవక సంఘచాలకుడు బాబూరావు దేవరాస్ రాష్ట్రీయుంతటా తమకార్యక్రమమును నేటి నుండి పునః ప్రారంభించుటకు సంకల్పించితిమని ఒక ప్రకటన చేసెను.

కాన్పూరు

ఇచ్చట అధికారులు ఒక ఆర్. ఎస్. ఎస్. ముద్రణాలయమునకు సీలు వేసినట్లు తెలుస్తున్నది. సంఘకరపత్రములు కూడ కొన్ని దొరికినవి.

సాంగ్లీ

పానికపోలీసులు రాష్ట్రీయ స్వయం సేవకసంఘమునకు చెందిన 250 మంది వాలంటీర్లను 9 వ తేదీ సాయంత్రము లోపుగా అరెస్టుచేసిరి. మరికొన్ని అరెస్టులు కూడ జరుగగలవు. వీరందరూ సాంగ్లీ (బొంబాయి) బుధగాన్, కొల్హాపూర్, ఇస్లాంపూర్ ప్రాంతములకు చెందినవారు.

ఆర్.ఎస్.ఎస్. వార్తలపై నిషేధం

నాగపూరు, డిసెంబరు 10: రాష్ట్రీయ స్వయంసేవకసంఘంవారిని గూర్చిన ఎట్టి వార్తలనూ ప్రకటింపరాదని గత సాయంత్రం సి. పి. రాష్ట్రప్రభుత్వం చేసిన నిషేధాజ్ఞలవల్ల నేటి ఉదయం సంఘసభ్యుల అరెస్టువార్తలను ఒక్కపత్రికకూడా ముచ్చటించలేదు. ప్రభుత్వ నిషేధాజ్ఞను మాత్రమే ప్రకటించినవి.

హోంశాఖామంత్రి పండిట్ డి. పి. మిశ్ర నేటిమధ్యాహ్నం జరిపే పత్రికా సమావేశంలో బహుశా తమ కారణములను వివరింపవచ్చును.

గతరాత్రి అరెస్టయినవారిలో సి. పి. మహారాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షుడు డా॥ పరంజ్పే ఉన్నాడు.

రష్యా ఆరోపణ నెహ్రూ ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

గమనించి మీ బాధ్యతలను మీరు నిర్వహించవలెను. అంటే మీరు రాజకీయాలలో పాల్గొనవలెనని కాదు.

మహనీయతకు చిహ్నమైన హిమాలయ పర్వత పాదాలకు సమీపంలో మీరు శిక్షణము పొందిఉన్నారు. మీ రంతా ఆ పర్వతందగ్గర అనేక గణపాతాలు నేర్చుకోవచ్చును. అనేకసార్లు విదేశీయులు లేక మీదుగా దండయాత్రలు జరుపప్రయత్నించినప్పటికీ ఆ పర్వతం తొణకకుండా నిశ్చలంగా ఉత్తర సరిహద్దులకు కాపలా దానువలె నిలవబడినది. తల మంపుగా ఎన్నో ఆపదలు చుట్టుముట్టినప్పటికీ మీరు కూడా చలించకుండా ధైర్యంగా నిలబడి మీ కర్తవ్యాన్ను నిర్వహించవలెను" అని పండిత నెహ్రూ ప్రబోధించెను.

నెహ్రూ ఉపన్యాసానంతరం 1948 సం॥ అత్యుత్తమ విద్యార్థికి ఒక ఎంకి పతకాన్నీ, అత్యుత్తమ దళానికి పంచమజార్జీ పతకాన్నీ బహూకరించుట జరిగెను.

ఇండోనీసియా ప్రతిష్టంభన

డచ్చివారితో సంప్రతింపుల పునఃప్రారంభానికి రిపబ్లిక్ ప్రభుత్వయత్నం

బటేవియా, డిసెంబరు 9: ఇప్పటికి మూడేండ్లుగా డచ్చివారితో తమ కేర్పడిన తగాదా పరిష్కారమునకై సంప్రతింపులను తిరిగి ప్రారంభించుటకు, ఇండోనీసియా రిపబ్లిక్ ప్రభుత్వం, ఐక్యరాజ్య సమితి సామరస్య సాధనసంఘం ద్వారా డచ్చి ప్రభుత్వమునకు క్రొత్త ప్రతిపాదన నొకదానిని అందజేసినట్లు నమ్మకముగా తెలియుచున్నది.

ఇండోనీసియా ను దర్శించి వెళ్ళిన డచ్చి అమాత్య రాయబారవర్గంతో రిపబ్లిక్ ప్రభుత్వ సంప్రదింపుల వైనమును ఎరుకపరచుచూ, సామరస్య సాధనసంఘమునకు పంపిన నివేదికలో యీ క్రొత్త ప్రతిపాదన చేయబడినదట.

ఉభయప్రభుత్వములమధ్య మామూలుగా సంప్రతింపులు తిరిగిప్రారంభమైనట్లయితే ప్రతిష్టంభనా పరిష్కారమునకు అనువుగా రిపబ్లిక్ ప్రభుత్వం క్రొత్త ప్రతిపాదన నొకదానిని చేయవచ్చునని, తెలియుచున్నది. ఉభయ పక్షములమధ్య సంప్రదింపులకు లోగడ, సమితి సామరస్య సాధనసంఘం నిర్దేశించిన ప్రాతిపదికలో మార్పేమీ ఉండబోదనిగూడా తెలియుచున్నది. ఉభయపక్షముల ప్రతినిధులు, జరిపిన యిష్టాగోష్ఠి సంప్రదింపులను గురించి, ఉభయపక్షముల ప్రకటనలకోసం తాము ఎదురుచూచుచున్నట్లు, యీ ప్రకటనలు అందిన తరువాతే భద్రతామండలికి తమనివేదిక ఇచ్చునని, సామరస్య సాధనసంఘ సభ్యుడొకడు వెల్లడించెను.

ఫెడరల్ తాత్కాలిక ప్రభుత్వ స్థాపన: రిపబ్లిక్ ప్రభుత్వవైఖరి

ఇండోనీషియాలో ఫెడరల్ ప్రభుత్వ మేర్పాటయ్యే ఈ పరిణామదశలో డచ్చి సర్వ స్వతంత్రాధికారమును గుర్తించవలసి ఉన్నట్లయితే, యింతవరకూ, రిపబ్లిక్ ప్రభుత్వం చలాయించుచున్న వాస్తవిక అధికారములను గుర్తించుటకూడా అవసరము అని రిపబ్లిక్ ప్రభుత్వ సమాచార శాఖామంత్రి అనెను.

"రిపబ్లిక్ ప్రభుత్వం ఒడంబడికనే వాంఛించుచున్నది. యావత్ ఇండోనీషియాకు తాత్కాలిక

నోటీసు

ఎస్. ఎస్. రైల్వే

ఎస్. ఎస్. రైల్వేమీద పనులకు టెండరు—ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

దిగువ తెలుపబడిన పనులకు కావలసినప్పుడు అర్హులగు కాంట్రాక్టరులనుండి ఎస్. ఎస్. రైల్వే, చీఫ్ యింజనీరుగారు సీలు వేసిన టెండర్లను కోరుచున్నారు. (1) సాలు పరి మరమ్మత్తుపనులు (సెక్షను కంట్రాక్టులు) (2) కంకర, మట్టి, పొడ్డు మసి, యిసుక, రాళ్లు, యితర పరికరములు తెచ్చుట, లోడింగు చేయుట, (3) బిల్డింగులు, స్లాబ్ ఫారములు వగైరా నిర్మించుట, (4) సుట్టి పనులు, రోడ్డుపనులు, (5) ఎలెక్ట్రిక్ పనులు, (6) శానిటరీ పనులు, (7) ఎరువు, బంగాళాలకు చిన్న సవ్వయి చేయుట.

ఈ రైల్వేమీద పనులు చేయుదలచిన కంట్రాక్టర్లు, తయారు చేయబడుచున్న కంట్రాక్టరుల అప్రూవ్‌డ్ జాబితాలో వారు చేర్చుకొనబడుటకు పైన తెలిపిన పనుల అయిటములలో వారు ఏ అయిటములు చేయుదురో తెలియపరచుచు, తమ దరఖాస్తులను పంపవలసినదిగా కోరబడుచున్నారు.

దరఖాస్తులన్నియును (1) సాల్వెన్సీ సర్టిఫికెటులోను, (2) ఇది వరకు చేసిన పనులు, అనుభవముయొక్క సర్టిఫికెట్లతోను 31-12-1948 తేదిలోగా సికింద్రాబాద్, ఎస్. ఎస్. రైల్వే, చీఫ్ యింజనీరుగారి అడ్రెసుకు చేరునాన పంపవలెను.

అప్రూవు కాబడిన జాబితాలో యిది వరకే చేరియున్న కంట్రాక్టర్లుసూడ్రా క్రొత్త దరఖాస్తులను పంపవలసినదిగా కోరబడుచున్నారు. (పైన తెలిసిన డాక్యుమెంటు పంప నవసరము లేదు.) వారు తిరిగి దరఖాస్తు చేయనియెడల వారిపేర్లు జాబితాలో నుండి తీసివేయబడవచ్చును.

రబ్బరు గాజులు

రింగ్ 24 గాజులు	రు 0-11-0
పట్టి 24 గాజులు	రు 0-13-0
నేమనల్ 24 గాజులు	రు 1- 0-0
వించుడంగ్ 24 గాజులు	రు 1- 6-0
లైకోవించు 24 గాజులు	రు 1- 6-0
4 రింగ్ 24 గాజులు	రు 1-10-0
4 రింగ్ స్పెషల్ 24 గాజులు	రు 1-14-0
డ్రెస్డిమీడియం 24 గాజులు	రు 3-10-0
60 గాజులుగల ఒక శాంపిలుపెట్టె	రు 7-12-0

BABY JEWELLERS,
50, China Bazaar Road, Madras.

రు 22/8- సెంటర్ సెకండు వాచ్ ఉచితము



అపూర్వమైన రిస్టువాచీలు. క్రొత్తరకపైన్ డెంటు, అందమైన ఆకారములు, క్రొత్తమాదిరి, స్విస్‌మేడ్, ప్రతిది 3 ఏళ్ల గ్యారంటీ.

రౌండ్ క్రోంకేసు 18/8, సెంటర్ సెకండ్ 22/8 ఫ్లాట్‌షేపు 4 రాళ్లు క్రోం 23/- చిన్న సైజు 25/- 7 రాళ్లు క్రోం కేసు 27/- రోల్డ్‌గోల్డు 38/- 15 రాళ్లు క్రోంకేసు 32/- రోల్డుగోల్డు 53/-

రెక్టాంగ్యులర్ రర్‌స్టాన్సు (బొమ్మలోమాదిరి) 5 రాళ్ల క్రోం కేసు 30/- రోల్డుగోల్డు 35/- 7 రాళ్ల క్రోంకేసు 37/- రోల్డుగోల్డు 48/- 15 రాళ్ల క్రోం కేసు 52/- రోల్డుగోల్డు 60/- అలారం టైంపీసు 18/- మేరి 22/- పెద్ద 25/- పోస్టేజి అదనము- 3 రిస్టువాచీలు ఒకసారి కొనువారికి రు 22/8. రిస్టువాచి ఉచితము.

H. DAVID & Co.,
Post Box No. 11424, Calcutta.

Allenburys
అలెన్ బరీస్
గ్లిసరిన్ మరియు కుప్పెలు
గ్రాడపండ్లు కలిసిన

నోటి, గొంతులోని భాగములను శుభ్రముచేసి కంఠధ్వనిని మధురమైన సొంపుగాను, శుద్ధముగాను ఉంచును.

అది అలెంబరీ వారి ప్రాడక్టు.
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్
వారిచే ఇంగ్లండులో తయారు చేయబడినది.

CATARACT
Try Degon,s "EYE-CURE" (Regd guaranteed, Specific for CATARACT and all other eye-troubles, No risk, Thousands cured without operation. Safe sure world-wide reputed and tested' Success guaranteed, Particulars free Price Rs. 3. Postage As. 12 Please Correspond in English.
KAMALA WORKS (A. P.)
Panchpota, Bengal

తుష్ణ బిల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika, Press No. 7, Thambu Chetty St. Madras.

92 మంది కమ్యూనిస్టు ఖైదీల నిరశనవ్రతం

మచిలీపట్నం కోటజైలు స్థితిగతులపట్ల నిరసన

మచిలీపట్నం, డిసెంబరు 7: ఇచ్చటి కోటలోని స్పెషల్ సబ్ జైలులోనుండ బడిన 92 మంది కమ్యూనిస్టు ఖైదీలు 5 వ తేదీ రాత్రి నిరశనవ్రతం ఆరంభించిరి. జిల్లాకలెక్టరు ఆర్. యస్. మలయప్పన్, సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కె. పి. సాయ్యుఏలుగార్లు నిన్న ఉదయము ఆచ్చటికి జిల్లా ఖైదీలనుచూడగా, వారు తమకు గల కోర్కెలను మెమోరాండంద్వారా అందజేసిరి. వాటిని కలెక్టరుగారుచూచి, అవి ఎంతవరకు సమంజసమో తాము చెప్పలేరని, రూల్సుప్రకారం ఖైదీలకు యివ్వవలసిన అన్ని సదుపాయములు వారికి ఇవ్వబడుచున్నవని, ఈ మెమోరాండమును ప్రభుత్వమునకు పంపెదననితెలిపి, ఈ సలహాకు భిన్నముగా నిరశనవ్రతము పాటించిన దాని ఫలితములు వారే అనుభవించాల్సి వస్తుందని తెలిపిరి. కలెక్టరుగారి సలహాఫలితముగా ఖైదీలందరూ నిన్న రాత్రి భోజనముచేసిరి. (స్వ. వి.)

కమ్యూనిస్టులకోసం గాలింపు

విశాఖపట్నం, డిసెంబరు 8: ఈజిల్లా కమ్యూనిస్టులు చాలమంది పరారీలో ఉన్నట్లు తెలియుచున్నది. ఈమధ్య రిజర్వు పోలీసు బలగము అనకాపల్లి తాలూకా మాడుగుర గ్రామం చుట్టుముట్టి కమ్యూనిస్టులకోసం గాలించిరి. కాని ఫలితం లేకపోయెను.

ఇచ్చటి జైలులోని 230 కమ్యూనిస్టు డిటెన్యూలు నీటికి నూటికి నిరశనవ్రతం అని ఉద్యోగులను బాధించుచుండుటవల్ల ప్రభుత్వం, వారిని కడలూరు జైలుకు పంపెను.

గుడ్సుబండి పట్టాలు తప్పుట

చీరాల, డిసెంబరు 8: ఈ రోజు సాయంకాలము ఘంటూరు 6 గంటలకు, బాపట్ల పోవు గుడ్సుబండి స్టువార్టుపురం బాపట్ల స్టేషన్ల మధ్య పట్టాలు తప్పెను. తర్వాతి జాకీలు పెట్టి ఎత్తి సరిచేసిరి. రైల్వే లైనుకు నష్టములేదు. ఇందువలన ఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు యీ స్టేషనులో నిలచిపోయెను. ఇతర రైళ్లు రాకపోకలకు ఆటంకము లేదు.

దేవాలయముల క్రొత్త చట్టం

హిందువులలో ఒకే తెగకుద్దేశింపబడి నిర్మించిన దేవాలయములందు అన్ని తెగల వారు ప్రవేశించి అర్చన చేసుకొనుటకు అధికారమిచ్చుచు మదరాసు దేవాలయ ప్రవేశ చట్టము (1947) ను సవరించుట కొక బిల్లును ప్రధాని రామస్వామిరెడ్డిగారు ప్రకటించిరి. అందలి కారణోద్దేశములలో యిట్లు తెలుపబడెను.

హరిజన ప్రవేశమునకనుమతించు 1947 చట్టములో "దేవాలయము" అను పద నిర్వచనమునందు "సాధారణంగా హిందువు లందరికి ఉద్దేశించి నిర్మింపబడిన దేవాలయములు" అని గలదు. హిందూధర్మాదాయములబోర్డు చట్టమునందు దేవాలయమను పద నిర్వచనమందు "హిందుసంఘంలో ఏ తెగవారికొరకైనా ఉద్దేశింపబడి నిర్మింపబడిన దేవస్థానము" అని గలదు, హరిజన ప్రవేశానుమతి చట్టమునందలి నిర్వచనంలో హిందువులందరికి ఉద్దేశింపబడి నిర్మించిన వాటిలోనే హరిజనులు ప్రవేశింపవచ్చునని యున్నందున, కొన్ని దేవాలయములు హిందూసంఘములో నొక తెగవారికి మాత్రమే ఉద్దేశింపబడినవి యుండుటచేతను, అట్టి దేవాలయముల ధర్మకర్తలు, హరిజన ప్రవేశచట్టము తమ దేవాలయములకు వర్తింపజేయరాదని ఆక్షేపించుచున్నారు. హరిజనులకు అటువంటి దేవాలయములందు గూడచేరి ప్రార్థనచేసికొనుటకు హక్కుండాలని తలంచి, ప్రభుత్వంవారు యీ చట్టం చేయుచున్నారు.

మరియు దేవాలయప్రవేశ చట్టంక్రింద నేరములు ఒకరి భిన్నాభిప్రాయలేకుండానే ప్రభుత్వోద్యోగులు దళుల పుచ్చుకొనదగ్గవిగా యీ సవరణచట్టమునందు మార్చబడెను.

రైల్వే కిరాణీదుకాణాలు

జనవరి 1 తేదీనుండి రైల్వే కిరాణీ దుకాణాలందు, రైల్వేలకు కొంతవరకే సంబంధమున్న ఉద్యోగులకు, రైల్వే ఉద్యోగుల ప్రయివేటు నౌఖరులకు, రైల్వే పోలీసు, కంట్రాక్టరులు మున్నగు యితర శాఖల కుటుంబీలకు యిపుడిస్తున్నట్లు బియ్యం పప్పులు వగయిరా రైల్వే దుకాణాలలో కొనే సౌకర్యం తొలగించబడునని, కేంద్ర ప్రభుత్వమువారు మదరాసు రైల్వే అధికారులకు తెలిపిరి. రైల్వే హాస్పిటల్సు అస్పత్రులకుగూడ యీ దుకాణములనుండి సప్లయిచేయబడవు, బజట కొనుక్కోవలసి యుండును.

పోరంబోకుల సేద్యం సందర్భంలో కొట్లాట

గాయపడ్డ 9 మందిలో ఒకని మరణం

చీరాల, డిసెంబరు 7: ఇచ్చటికి 10 మైళ్ళదూరమున గల ముసుకొండపాడులో ప్రభుత్వ పోరంబోకుల సేద్యం సందర్భంలో గ్రామస్థులు క్రైస్తవులకు తగాదా పెరిగి నిన్నమధ్యాహ్నం కొట్లాట జరిగెను. ముగ్గురు రెడ్లు, 6 గురు క్రైస్తవులు గాయపడిరి. పెదుళ్ళపల్లి పోలీసువారు వీరిని సానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసికొనివచ్చి చికిత్సకు ఏర్పాటు చేసిరి. బాగాగాయపడ్డవారిలో స్టూవర్టుపురం సెటిల్‌మెంటు పాస్టరు ఆర్. ఎ. వాల్టరుగారు, వేదుదయం అస్పత్రిలో చనిపోయిరి. మరొకరికి చాల ఎక్కువగనున్నది. వాల్టర్‌గారు ఉభయ పక్షములకు రాజీచేయబోగా తలమీద బలమైనదెబ్బలు తగిలెనని తెలిసినది. పెదుళ్ళపల్లి పోలీసువారు ఇం. పి. కో. 147, 148, 326, 302 సెక్షన్లక్రింద కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు చేయుచున్నారు.

4 గురి అరెస్టు

చీరాల, డిసెంబరు 9: ముసుకొండపాడు కొట్లాట సందర్భమున పెదుళ్ళపల్లి పోలీసువారు 4 గురిని అరెస్టుచేసి బాపట్ల సబ్ జైలులో రిమాండుచేసిరి. చీరాల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, పెదుళ్ళపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగార్లు ఇంకను దర్యాప్తులు గావించుచున్నారు.

భా. ప్ర. రా. స. ఆంధ్రశాఖ జిల్లా సంఘాల నిర్మాణం

విజయవాడ, డిసెంబరు 8: భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు: ఇంతవరకు పశ్చిమగోదావరి, తూర్పు, పశ్చిమ కృష్ణా, కడప, చిత్తూరు జిల్లాలలో మాత్రమే జిల్లాసంఘములు ఏర్పడినవి. మిగతా జిల్లాలలో త్వరగా ఏర్పాటు చేయుటకు అయా కన్వీనర్లు శ్రద్ధవహించవలెనని కోరుచున్నాను.

భాషారాష్ట్ర విచారణసంఘం వారి నివేదిక యీనెల 15-వ తేదీలోగా వెలువడనున్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయములో వారి సిఫారసుపెట్టిపో బయట పడగలదు. ఇందుపై ముందు కార్యక్రమమును గూర్చి ఆలోచించి నిర్ణయించి అమలు జరుపవలసియుండును. విచారణ కమిషను వారిని వేదిక యెట్లున్నను మనము నిర్వహింపవలసిన పని చాలయుండును. నిర్దిష్టమైన కార్యక్రమమును నిర్ణయించి ఆంధ్ర జేశమంతట దీక్షతో నిర్మాణకార్య విధానమును జిల్లాసమితులు అమలు జరుపవలెను. 35 సంవత్సరములుగా ఉన్న ఆంధ్రుల వాంఛ త్రోసిపేయ జాడబడుచున్న ఈ సమయములో ఆంధ్రులు విశ్రేదములువదలి, సమైక్యతతో కృషిచేయవలయునని మనవి చేయుచున్నాను. బళ్లారిజిల్లా ఆదవానిలో జరుపనెంచిన "భాషాప్రయుక్త రాష్ట్ర మహాజనసభ" రాబోవు జనవరిలో జరుపుటకు వాయిదా పడినది.

బాపట్ల పంచాయతీబోర్డు ఎన్నికలు

బాపట్ల, డిసెంబరు 8: నిన్న ఉదయం స్థానిక పంచాయతీ బోర్డు ఎన్నికలు జరిగినవి. అజే రాజరత్నంగారు ప్రెసిడెంటుగాను, తోట వీరాస్వామిగారు వైస్ ప్రసిడెంటుగాను, కోలా సూర్య ప్రకాశరావు యాతం యల్లమంద, జొన్నలగడ్డ సత్యనారాయణ, గొర్ల బసవయ్య, కత్తి రత్నం, గేంబావదు, దోనేపూడి రంగయ్య, అజే అంకయ్యగార్లు సభ్యులుగాను ఎన్నికయిరి. రాజరత్నంగారు యిదివరలో వైస్ ప్రెసిడెంటుగా యుంటూ రాజీనామా యివ్వకుండా మరల ఎన్నికలలో నిలచి నందునను, దోనేపూడి దుర్గయ్యగారు పంచాయతీ బోర్డు మెంబరు అయినందున దీనికి పనికిరారని కొందరు పెంటపై స్థానిక తహశీల్దారువారికి రిపోర్టులు పంపిరి.

ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు అధ్యక్షత

సదనిని వెంకటరంగ రామలింగంగారు డిసెంబరు 8 వ తేదీనుండి వదలుకొనిరి.

జమ్ములమడుగు కిసాన్ కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగ కె. నాగదాసప్ప, ప్రధాన కార్యదర్శిగ ఎల్. బాలసుబ్బారెడ్డిగార్లు ఎన్నికయిరి.

చేనేతవస్త్రాలు-పాకిస్తాను

చేనేత వస్త్ర వ్యాపారస్థుల తరఫున మదరాసు ప్రభుత్వం వారికి అనేక విన్నపాలు వచ్చినవి. సరకు చాలమిగిలి పోయినందున, పాకిస్తానుకు ఎగుమతి చేయుటకు అనుమతించమని వారు కోరుచున్నారు. ఈవిషయం కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించవలసియున్నది కాన, వారికి విన్నపముల సారాంశం పంపబడెను. కాని, పాకిస్తానులో చిన్నని మిల్లుపస్త్రాలకే గిరాకి యుండికాని చేనేత వస్త్రాలకట్టే గిరాకీ లేదని అధికారవర్గాలందు తెలుపబడుచున్నది.

వయోజన విద్యా కేంద్రాలు

పట్టభద్రులంతా పనిచేయు నిర్బంధించాలి

కార్పొరేషను కమిషనరు సూచన

మదరాసు, డిసెంబరు 9: "కార్పొరేషనువారు, ప్రభుత్వంవారుకూడా కృషి చేస్తున్నా, యింకా పురజనులలో 90% వంతుయుంది విద్యలేకుండా యున్నారు. కనుక పట్టభద్రులంతా వయోజన విద్యా వ్యాపకమునందు కొంతకాలం విధిగా పని చేయుటట్లు నిర్బంధించే శాసనం అమలు జరపాలి" అని కార్పొరేషనుకమిషనరు రా. సా. చ. నరశింహంగారు, నిన్న సాయంకాలం వయోజన విద్యాకేంద్రముల వార్షికోత్సవమునం దుపన్యసించుచు నుడిడిరి. సభ కార్పొరేషను సభామందిరమున మేయరు రామస్వామిగారి అధ్యక్షతను జరిగెను. సూపరవైజరు వి. కృష్ణగారువార్షిక నివేదిక చదివిరి. పదికేంద్రాలు కార్పొరేషనువారు నిర్వహించుచు, 20 ప్రయివేటు వ్యక్తులు నడుపుచున్నవాటికి ధనసహాయం చేస్తున్నారని, 900 మంది వయోజనులు విద్యనేర్చుకొనుచున్నారని తెలిపిరి.

కమిషనరు ప్రసంగించుచు, డివిజను కొక వయోజన విద్యాకేంద్రం స్థాపించాలని కార్పొరేషనువారి నుద్దేశించిరని తెలిపిరి. ప్రాథమికవిద్యకై సాలీనా రూ 28 లక్షలు ఖర్చుచేయుచున్నారు. నగరంలో 178 పాఠశాలలలో 58000 పిల్లలు చదువుచున్నారు. వారిలో 9000 మంది హరిజనులు. వారికి మధ్యాహ్నం ఉచితంగా తిండిపెట్టినా ఎక్కువమంది చదువు నేర్చుకొనుటకు రాకున్నారని, సంఘసేవకులు తప్రచారచేసి, విద్యావ్యాప్తి చేయించాలని, కోరిరి.

మేయరు ఎస్. రామస్వామినాయుడుగారు ఉపన్యసించుచు, స్వాతంత్ర్యం కాపాడుకొనుటకు ప్రజలందరు విద్యనేర్చియుండుట అవసరమనియు, హరిజనోద్ధరణ నిధి రూ 1 కోటినుండి, విద్యావ్యాప్తికి ఎక్కువభాగం ప్రత్యేకించమని తాను కమిషనరు ప్రభుత్వంవారిని కోరుచున్నామనియు తెలిపిరి. మాతృభాషతోపాటు హిందీకూడ అందరు నేర్వాలనిరి.

మదరాసు ప్రాథమిక ఉపాధ్యాయులు

ఉత్తర మదరాసు ఎయిడెడు ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల సంఘ వార్షిక సమావేశం 4 వ తేదీని. సుందరమూర్తి చెట్టిగారి అధ్యక్షతను జరిగినపుడు, ఉపాధ్యాయుల జీతములు పెంచాలనియు, నెలవారీ గ్రాంటులిచ్చే ఉత్తరువు త్వరగా అమలు జరపాలనీ, ఎయిడెడు పాఠశాలలో పాఠ్యాయులకు గూడ ఇంటిఅద్దెలు అలవెన్సు యివ్వాలనియు, విద్యాశాఖాధికారుల అనుమతి పొందనిది ఎయిడెడు పాఠశాలల మేనేజరులు ఉపాధ్యాయులను తొలగించరాదనియు కోరుచు తీర్మానించబడెను.

ఈ దిగువవారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడిరి:—శ్రీ ఎం. ఎస్. శ్రీనివాసయ్యరు (అధ్యక్షులు) యల్లాప్రగడ వెంకటసుబ్బారావు, శ్రీమతి లూసియా వుడు మెనుగార్లు ఉపాధ్యక్షులు, శ్రీమతి ఎస్. కృష్ణబాయి కార్యదర్శిని, జాను విలియమ్సు సహాయ కార్యదర్శి, వి. సుందరమూర్తి, కోశాధికారి.

అనీతిఉద్యోగుల శిక్షలు

మదరాసు ప్రభుత్వంవారు జానుమూసములో అనీతిసేరములకై 199 ఉద్యోగులపై సేరములు విచారించిరి. అందు 18 గురిపై సేరం రుజువుకానందున విడిచిరి. 116 మందిపై విచారణ పూర్తికాలేదు. మిగిలిన 18 మందికి శిక్షలు విధించబడినవి.

చేనేత పారిశ్రామికుల సభ

చిన్నరాష్ట్ర చేనేతవస్త్ర వ్యాపారస్థులసంఘంవారు యీ నెల 11 వ తేదీ మధ్యాహ్నము 3 గం. మదరాసు సెంటు మేరీసు హాలులో రాష్ట్రీయసభ జరిపెదరు. డా॥ సర్ ఆ. లక్ష్మణస్వామిముదల్యారుగారు సభ తెరిచెదరు. ఎం. ఎస్. మిత్రీదుగారు, ఎం. ఎల్. ఎ. సభాధ్యక్షత వహింతురు.

ప్రొఫెసరు సి. ఎం. శివరాము (దివ్యద్రష్ట) జన్మదినోత్సవం రాజాజి హాలులో 12 తేదీ సాయంకాలం 4.15 గం. జరుపబడును. శ్రీ కళా వెంకట్రావుగారు అధ్యక్షత వహింతురు.

వి. ఆర్. రంగనాథ మదల్యారుగారు, విద్యాశాఖ డిప్టిడైరక్టరు, సైదాపేట రీచ్చుకాలేజి ప్రిన్సిపాలుగా నియమింపబడిరి.

ఇండియా మెడికలు కౌన్సిలు సభ్యులుగ డా॥సర్ ఆ.లక్ష్మణస్వామి ముదల్యారుగారు, తిరిగి ఎన్నుకొనబడిరి.

ఉద్యోగుల మార్పు

డా॥ ఎం. కె. కృష్ణమీనాక్షిగారు, విశాఖపట్నంనుండి మదరాసు మెడికలుకాలేజి ప్రధానురాలుగాను, ఎగ్మూరు స్త్రీల అస్పత్రిలో వైద్యులుగను మార్చబడిరి.

కార్మిక తగవు

సామర్లకోటలో మూడు పెరుకుల పరిశ్రమ కంపెనీలందు కార్మికులకు యజమానులకు ఉన్న తగవు పరిష్కరింప విజయవాడ ఇండస్ట్రియలు ట్రిబ్యునలుని ప్రభుత్వంవారు కోరిరి.

మంత్రి ఎ. బి. షెట్టిగారు

గౌ॥ ఎ. బి. షెట్టిగారు ఆరోగ్యశాఖ మంత్రిగారు, 13 తే. రాత్రి మదరాసు విడచి, 14 15 తే. సామర్లకోట, కాకినాడ చూచుకొని 16 ఉదయం తిరిగి మదరాసు చేరుదురు.

అయిసవరం

మదరాసు కార్పొరేషను పరిహద్దులలో బసవరం చేర్పుటకు ప్రభుత్వంవారు అంగీకరించలేదు.

సింధులీగు అధ్యక్షతకు ఖురో రాజీనామా

కరాచీ, డిసెంబరు 8: మూడురోజుల క్రిందట సింధులీగు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడియుండిన మాజీ సింధు ప్రధాని మహమ్మద్ ఖురో తన అధ్యక్షతకు రాజీనామా సమర్పించెను. తనపై మోపబడిన నేరములపై విచారణ సంఘమువారి నిర్ణయములు తెలియువరకు తాను పైవోలెగ యుండగోరుచుండెనని ఆయన తన రాజీనామాలేఖలో తెలిపెను. తాను నిర్దోషియని ఆయన చెప్పుచు పాకిస్తానులో రాజకీయనైతికప్రమాణములను హెచ్చించుటకే తాను ఈ చర్యకు సెనమచున్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు

కలకత్తా రవాణావిధాన పరిశీలన

కలకత్తా, డిసెంబరు 8: కలకత్తా రవాణా విధానమును పరిశీలించుటకై మద్రాసు ఆర్థిక రవాణాశాఖలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు. నేటిసాయంకాలము విమానములో ఢిల్లీనుండి యిచ్చటికి విచ్చేసిరి. శాంతినికేతన పట్టభద్రులను శ్రీ రెడ్డిగారు రేపు ఉదయము సీమ్‌టోలా ఘాటువద్ద రవీంద్రకవిచంద్రుని దహనస్థలమును దర్శించెదరు. సాయంసమయమున శాంతినికేతన ప్రాంత విద్యార్థులు శ్రీ రెడ్డిగారికి అల్పాహారవిందు చేసెదరు. రెడ్డిగారు డిసెంబరు 10 న విశాఖపట్నమునకు బయలుదేరివెళ్లెదరు. అచ్చట వారు ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రధానసభలో పాల్గొనెదరు. రవీంద్రకవిచంద్రునిశిలా విగ్రహము నావిష్కరించెదరు. (ఆ. ప్రె.)



ఇంతవరకు కూడ పాటి మెరుగనిది!
ఇప్పుడు ఎంచు మంచిగంధం మూలెల్లిందిలోనూ మైసూరు మంచిగంధం మూలమూలలకే ప్రధానమైనది. అత్యుత్తమమైనదియున్నూ. మంచుందో ఉపయోగించుకోవాలికి, దబ్బులను తయారుచేసుకోవాలికి, మనవనవిధ్ధ తదితర వస్తువులను తయారుచేసుకోవాలికి. 'మైసూరు' అని పేరుగల శాండల్‌వుడ్ ఆయిల్ అత్యుత్తమమైనది.
మైసూరు
శాండల్ వుడ్ ఆయిల్
మైసూరు ప్రభుత్వం వారిది

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈ రైల్వే బ్రాడ్, మీటర్ గేజి సిస్టములమీద దిగువ సబ్ డివిజనుల తాలూకు పీస్ వర్కు కంట్రాక్టులకు 1948-వ సం॥ డిశంబరు 29-వ తేది బుధవారము పగలు 12 గంటలవరకు, మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే విడివిడిగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

బ్రాడ్ గేజి

1. మద్రాసు బిల్డింగ్సు = పెరంబూరు వర్క్సు స్టేషను సహా మద్రాసులోను చుట్టుప్రక్కలను అన్ని బిల్డింగులు రోడ్లు, వర్క్సు.
2. రాయపురము — సౌత్ వెస్టు లైనుమీద మద్రాసునుండి అంబత్తూరు, బేసిన్ బ్రిడ్జినుండి మద్రాసు బీచి, వాషర్‌మన్ పేట నుండి కొరుకుపేట, వ్యాసర్పాడినుండి కొరుకుపేట, వ్యాసర్పాడినుండి వాషర్‌మన్ పేట, తండియార్పేటవద్ద మార్షలింగ్ యార్డు, క్వార్టర్సు.
3. ఆవడి = ఆవడి రిజర్వుబేసుసహా అంబత్తూరునుండి ఆర్కోణము.
4. ఆర్కోణము — ఆర్కోణమునుండి యర్రగుంట్ల.

మీటర్ గేజి

5. గుంటూరు = గుంటూరు - మాచర్ల బ్రాంచి సహా దిగువపెట్టనుండి తాడేపల్లి.

సెట్టు 1-కి పదిరూపాయలు వంతున చెల్లించి, టెండరు పారములు ఇతర డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు 1-కి రు 2,000/- లు వంతున ముందుగా ధరావతు మొత్తము చెల్లించవలెను.

గుడ్డలయొక్క వాస్తవమైన సంగతులు

1948 సంవత్సర ప్రారంభమునుంచి హిందూదేశపు మిల్లులలో నూలు, గుడ్డలయొక్క ఉత్పత్తి క్రమముగా పెరిగినది. పనిచేయు దినములలోని ఉత్పత్తి దిగువ పొందుపరచబడినది.



రాబోవు సంవత్సరములో హిందూదేశపు మిల్లులు 4,500 మిలియను గజముల గుడ్డయును, సుమారు 898 మిలియను పౌనుల అదనపు నూలును తయారుచేయగలవని ఎంచబడుచున్నవి.

అదనముగా తయారైన నూలులో 80 మిలియను పౌనులు రేనులు, తాన్లు, దిబ్బలు, చేవంపలలు మొదలగు వాటి తయారుచేయు పరిశ్రమలలో కావలసియుండును. 40 మిలియను పౌనులు పాకిస్తాన్ నత్తికి బదులుగా ఎగుమతి చేయబడును. మిగిలిన నూలు చేనేత పరిశ్రమలకు, మనము నగ్గములకు వినియోగపడి 1,250 మిలియను గజముల గుడ్డ తయారగును.

5,750 మిలియను గజముల మొత్తము గుడ్డ ఉత్పత్తిలో, 450 మిలియను గజములు పాకిస్తానుకు ముడిసరుకుగా ఎగుమతి చేయబడును. 400 మిలియను గజముల గుడ్డ దేశ దరిద్రనారయణులకును, యితరదేశములనుండి దిగుమతియగు ఆహారపదార్థములు, యంత్రసామాగ్రి మొదలగు వాటికి చెల్లింపులకును కావలసియుండును.

అందువలన మన్నగలవారికొరకుగాను ఒక్కొక్కరికి 14 గజముల గుడ్డవంతున సరిపోవును. ఇందులో సుమారు 10½ గజములు మిల్లుగుడ్డ, 3½ గజములు చేనేత గుడ్డ తీసుకొనవలసియుండును. మిల్లుగుడ్డ మాత్రమే కంట్రోలు చేయబడినది.

యుద్ధమునకు పూర్వము 4 సంవత్సరములలో హిందూదేశపు మిల్లులు, చేనేత పరిశ్రమలు కలసి మనిషికి సగటున 14.1 గజముల గుడ్డ వచ్చునట్లుగా తయారుచేసినవి. జపాన్యుద్ధమునకుంది మనదేశములోని ఉత్పత్తిగూడా పెరిగినది. నూలుమిల్ల ప్రజాయము యీ పరిశ్రమ అభివృద్ధి అయినదో ఇంకా సూరు మిల్లులు ఏర్పడి, స్వాతంత్ర్యం 40 మిలియనుల నుండి 13 మిలియనులనుకు పెరిగి, గుడ్డల ఉత్పత్తి 5,750 మిలియను గజములనుండి 7,500 మిలియను గజముల వరకు హెచ్చును.

ముఖ్యముగా మనదేశమునకు ఎగుమతిచేయు త్రిబను, జపాను దేశములలో ఉత్పత్తి తగ్గిపోవుట వలన యుద్ధమునకు పూర్వము సంవత్సరమునకు 600 మిలియను గజముల ఎగుమతిచేయు యీదేశములనుండి ప్రస్తుతము 60 మిలియను గజములు మాత్రమే దిగుమతి యగుచున్నవి.

యుద్ధమునకు పూర్వముకంటే యిప్పుడు పౌనుకు ఒక్కొక్కరికి 14 గజములు మాత్రమే తక్కువ. ఈ పరిశ్రమాభివృద్ధి ప్లాను ప్రకారము యీ లోటు తీరగలదు. ఈ లోపుగా అందరికి సరిపోవునంత గుడ్డవున్నది.

అందరికి సరిపోవునంత వున్నది
కాని మీరు అందుకు లోబడవలయును

న్యాయమైన మీవంతునే కొనుడు

ASP.

పి మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సప్లై, ఇండియా గవర్నమెంటు వారిచే ప్రచురింపబడినది